nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఆగస్టు 7, 2025 | సంపుటి - 21 | సంచిక 323 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు



- చిక్కుకుపోయిన యాత్రికులు
- ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

వివరాలు 2

## ప్రధాని చైనా పర్యటన ఖరారు

**• ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన**

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(నినాదం):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అధికారి

**జగిత్యాల, నినాదం:**

తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు.



## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు



**హైదరాబాద్, నినాదం:**

గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.



## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- 65 లక్షల ఓటర్ల వివరాలను ఈ నెల 9లోగా సమర్పించాలి
- ఈసీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, నినాదం:**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది.

# 42% రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?

## బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

## తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బీజేపీ, బీఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన సీఎం



**• పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి • మోడీని గద్దె దించితేనే బిల్లు సాధ్యం • మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి**

బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించటానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(నినాదం):**

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు.

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మోడల్

- చారిత్రాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్లతో అండగా నిలబడ్డాం
- బీసీ కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ, నినాదం:**

తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కి పెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.



## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన మోదీ

**ఢిల్లీ, నినాదం:**

దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి.

## ప్రజలను మభ్యపెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

### కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్, నినాదం:**

బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమపెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



**హైదరాబాద్, నినాదం:**

50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే నని విమర్శలు చేశారు.



## తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

### సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటనలో

**హైదరాబాద్, నినాదం:**

అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## గుబ్బ కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

**ఎలాంటి ప్రాణ నష్టం లేదు.. భారీగా ఆస్తి నష్టం**

**జిన్నారం,(నినాదం):**

గుమ్మడిదల పురపాలక సంఘ పరిధిలోని అన్నారం గుబ్బ కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలో మంటలు చెలరేగి తక్కువ సమయంలోనే భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. మంటల కారణంగా దట్టమైన పొగలు చుట్టుపక్కల ప్రాంతాన్ని కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సిన వుంది.



## నదిలో పడిపోయిన కారు.. - ముగ్గురు మృతి

**ఢిల్లీ, నినాదం:** హిమాచల్ ప్రదేశ్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. సిమ్లాలో ఓ కారు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్గావ్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు.

## పెళ్లైన ఐదునెలలకే నవ వధువు ఆత్మహత్య

**కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని తల్లిదండ్రుల ఆరోపణ**



6

## బీసీ రిజర్వేషన్ల చట్టం అమలుకు ఢిల్లీలో కాంగ్రెస్ అఖిలపక్ష ఉద్యమం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేత చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసే దిశగా ముందడుగు వేయడం గొప్ప నిర్ణయం. ఇది కేవలం బీసీల హక్కుల గురించియే కాదు, ఇది సమస్త బీసీల గౌరవం, సమాజం పట్ల విధేయత గురించి తెలియజేస్తున్నది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అగ్రస్థానాల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్న నిబద్ధతకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉదాహరణ ఇది.

**- పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి**



## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

**ఢిల్లీ, ఆగస్టు 6(నినాదం):**

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

మొదటిపేజీ తరువాయి

ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %Iవఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడిరచారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు

మొదటిపేజీ తరువాయి

సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు–ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు–డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.



# 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?

మొదటిపేజీ తరువాయి



ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్దతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు– ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండిరగ్ లో ఉన్నాయన్నారు రేవంత్. నాలుగు నెలలుగా బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండిరగ్ లో ఉన్నాయని చెప్పారు రేవంత్ రెడ్డి. అపాయింట్ మెంట్ ఇవ్వాలని రాష్ట్రపతిని కోరితే ఇవ్వడం లేదన్నారు. రాహుల్ అనుమతితో తెలంగాణలో కులగణన చేపట్టామని చెప్పారు రేవంత్. రాహుల్ గాంధీ ఆశయం మేరకు 42 శాతం బీసీ కోటాబిల్లు తెచ్చామని చెప్పారు రేవంత్. 42 శాతంబీసీ కోటాం పోరాటం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో టీ–పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు– అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడి మాట వింటు–న్నాడని విమర్శించారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్టాల్రు నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా చూసైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### వెంటనే ఆమోదించాలి

**మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్**

బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు– చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు– భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

మొదటిపేజీ తరువాయి

బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

మొదటిపేజీ తరువాయి

బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈరోజు న్యూఢల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## పేదలపై ఎల్‌ఎండి నోటీసులు అన్యాయం

- 30 మీటర్ల పరిధి దాటి నోటీసులు ఇచ్చే హక్కు ఎల్ఎండి అధికారులకు లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్తా.. కలెక్టర్‌తో త్వరలో చర్చిస్తాం
- మాజీ మేయర్ సునీల్ రావు
- ఎల్ఎండి బాధితులను పరామర్శించిన బిజెపి నేత



**కరీంనగర్ (నినాదం):**

ఎల్ఎండి అధికారులు 30 మీటర్ల పరిధిని దాటి సప్తగిరికాలనీ పరిధిలోని పేదలకు, హస్నాపూర్ కాలనీవాసులకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు బుధవారం బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం న్యాయమైన గరిష్ఠ హద్దులు దాటుకొని భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "పేదల నివాసాలే లక్ష్యంగా మారడాన్ని సహించం, నోటీసులు ఉపసంహరించకపోతే పెద్దస్థాయి ఆందోళన చేపడతాం" అని ఘాటుగా హెచ్చరించారు. కరీంనగర్ నగరంలోని సప్తగిరి కాలనీ పరిధిలో బతుకమ్మ కాలనీ, హస్నాపూర్ కాలనీ, పెద్దమ్మ కాలనీల్లో నివాసముంటున్న వాసులకు ఎల్ఎండి అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేశారు. డ్యాం కట్ట 30 మీటర్ల పరిధిలో ఉన్న భూభాగంలో అనధికారికంగా నివసిస్తున్నారనే కారణంతో ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు బాధితులను పరామర్శించి, వారి ఆవేదన విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎస్సారెస్పీ లేదా ఎల్ఎండి అధికారులకు 30 మీటర్ల దాటి చర్యలు చేపట్టే హక్కు లేదు. తమ పరిధిని మించి ప్రజలపై ఒత్తిడి తేవడం చట్ట విరుద్ధం," అని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ ట్యాంకులు, ఆర్టీవో కార్యాలయం, ఐటీ టవర్, కేంద్ర విద్యాలయం వంటి ప్రభుత్వ నిర్మాణాలు కూడా డ్యాం కట్ట సమీపంలోనే ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ అంశాన్ని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. "బండి సంజయ్ వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కారానికి హామీ ఇచ్చారు," అని తెలిపారు.

## ముగ్గురు మృతి

మొదటిపేజీ తరువాయి

దీంతో కారు అదుపుతప్పి పబ్బర్ నదిలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను విశాల్ థాకూర్, అభ్య కందియాన్, హిమాన్షుగా గాయపడిన వ్యక్తిని హర్ష్ చౌహాన్‌గా గుర్తించారు. నది నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నవ వధువు ఆత్మహత్య

**న్యూఢిల్లీ, నినాదం:**

కోటి ఆశలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఓ మహిళ.. పెళ్లైన ఐదు నెలలకే తనువు చాలించింది. భర్త వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడిరది. అయితే, భర్త మాత్రం తన భార్య ఆత్మహత్య చేసుకుందని చెప్తుండగా.. యువతి కుటుంబం మాత్రం కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన అనురాగ్ సింగ్ హాంకాంగ్‌కు చెందిన షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలో సెకండ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి మధు (32) అనే మహిళతో ఈ ఏడాది ఫిబ్రవరి 25న వివాహం జరిగింది. అయితే, వివాహం సమయంలో రూ.15 లక్షలు కట్నం డిమాండ్ చేసినట్లు యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా యువతి ఫ్యామిలీ చూపించింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు ఇవ్వగలిగినట్లు చెప్పారు. అయితే, పెళ్లైన తర్వాత అనురాగ్ తనకు కట్నం కోసం పదేపదే ఫోన్ చేసి ఒత్తిడి చేశాడని మధు తండ్రి ఫతే బహదూర్ సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లైన నెలలోపే తొలిసారి తన కూతురు మధుపై అల్లుడు అనురాగ్ దాడి చేశాడని, దీంతో ఆమె పుట్టింటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. అడిగిన కట్నం చెల్లించామని.. దీంతో బిడ్డను తిరిగి తీసుకెళ్లినట్లు వివరించారు. అయితే, తన కూతురిని హింసించడం మాత్రం ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అనురాగ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధంలో ఉన్నాడని ఆరోపించారు. ఇటీవలే ఓ హోటల్‌లో తన మాజీ ప్రియురాలితో ఓ రాత్రి గడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 31న హోటల్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను కూడా ఫిర్యాదులో పంచుకున్నారు. ఆగస్టు 3 ఆదివారం నాడు అనురాగ్ తనపై దాడి చేసినట్లు మధు తన అక్క ప్రియతో చెప్పినట్లు యువతి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు గర్భవతి అని, తనను కడుపు తీయించుకోమని ఒత్తిడి చేసినట్లు చెప్పారు. 'ఆగస్టు 4న సాయంత్రం 4:32 గంటలకు అతను ఫోన్ చేసి నా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని చెప్పాడు. అతడే నా కూతురిని చంపాడని నేను అనుకుంటున్నాను' అని మధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## జయశంకర్ సార్ జయంతి వేడుకలు




**చింతపల్లి, ఆగస్టు 6( నినాదం)** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, జయశంకర్ సార్ జయంతి వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీలు, ప్రైవేటు కార్యాలయాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి తహసిల్దార్ కొండగడప రమాకాంత్ శర్మ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ. ముత్యాల రామ్మూర్తి, తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎండి హర్షద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జి. సునీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శులు విధిగా సమయపాలన పాటించాలి



**చింతపల్లి, ఆగస్టు 6( నినాదం)** గ్రామపంచాయతీల కార్యదర్శులు విధిగా సమయపాలన పాటించాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డి ఎల్ పి ఓ. శంకర్ నాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రామ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ లిస్టులను వార్డుల వారిగా కూర్పు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేకంగా ఇంకుడు గుంతల ఏర్పాటు కోసం గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ప్రతి కార్యదర్శి ఉదయం తొమ్మిది గంటల లోగా గ్రామపంచాయతీలో డి ఎస్ ఆర్. కొట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ. ప్రవీణ్ శ్రీధర్, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐక్యత క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సి సి



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం) :** ఐక్యత, క్రమశిక్షణకు మారుపేరు ఎన్ సి సి అని కల్నల్ కె వి ఎల్ లక్ష్మి రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి డిగ్రీ కళాశాలలో సుబేదార్ మేజర్ మాధవరావు, కొమ్ము మల్లయ్య, చంద్రబోస్, హర్మిత్ సింగ్ ,కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు ఆధ్వర్యంలో ఎన్ సి సి కేడెట్స్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరడం ద్వారా యువతలో క్రమశిక్షణతో పాటు ధైర్యం దేశభక్తి లాంటి విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎన్ సి సి లో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో సైన్యంలో చేరేందుకు అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. మొత్తం 56 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సామల శివారెడ్డి పరామర్శించిన
# కాంగ్రెస్ పార్టీ నాయకులు
## టి.పి.సి.సి జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా



**హుజూర్ నగర్, ఆగస్టు 06 ( నినాదం ) :** హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామల శివారెడ్డి ఇటీవలే కాలుకు ఇన్ఫెక్షన్ అయ్యి చిన్న శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన ఆయనను బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని వారి నివాస గృహంలో పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడెపు శ్రీనివాస్,జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బారాజు, అబ్దుల్ మజీద్, కోల ముంటయ్య, బొడ్డు గోవిందరావు, భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హాజరు శాతాన్ని పెంచాలి: భీమ్ సింగ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం):** బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతాన్ని పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ 2025 26 అకాడమిక్ సంవత్సరానికి 520 టార్గెట్ ను పూర్తిచేసిన ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్యను అధ్యాపకులను అభినందించారు. త్వరలో తరగతి గదులలో సీసీ కెమెరాలు స్మార్ట్ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళాశాలలో యోగ క్రీడలు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వాసు, నిరంజన్ రెడ్డి, సైదులు కృష్ణ, నవీన్, గురువయ్య ,రమేష్, లక్ష్మి, జ్యోతి ,పుష్పమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తనదైన శైలిలో ట్రాఫిక్ సమస్యలకు చెక్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ( నినాదం ) :** సూర్యాపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు తనదైన శైలిలో చెక్ పెడుతున్నారు ట్రాఫిక్ ఎస్సై సాయిరాం. ఇరుకైన రహదారులు కుడి కుడ రోడ్లలో అడ్డగా ఉన్న బోర్డులను తొలగించడమే కాకుండా బుధవారం సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ నుండి శంకర్ విలాస్ వరకు అడ్డగా ఉన్న షాపు బోర్డులను సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య పెరుగుతుండడంతో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామని తెలిపారు. దుకాణాలు హోటళ్ల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిత్యం ట్రంక్ అండ్ డ్రైవ్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మద్యం సేవించి వాహనాలను నడపవద్దని వాహనదారులకు సూచించారు.

## జయశంకర్ కు నివాళు లర్పించిన కాంగ్రెస్ నేతలు



**మిర్యాలగూడ ఆగస్టు 6 ( నినాదం):** మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డినివాళులర్పించి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని తన రచనలతో ఎండగట్టి, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం దశాబ్దాల తరబడి కృషి చేసి,స్వరాష్ట్ర సాధన కొ సం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళ ర్పించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగసాయిక, ఉబ్బపల్లి కాశయ్య, మాజీ కౌన్సిలర్లు ఎల్. రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.
## కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి

**కోదాడ,ఆగస్టు 5(నినాదం న్యూస్):** సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని,గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో బుధవారం రాత్రి స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమా నికి సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు....సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి



ఉండాలని కోరారు.సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్




నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి
## తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 06(నినాదం న్యూస్):** ఉన్నత ఫలితాలను సాధించాలంటే రాజీలేని పోరాటాలు చేయా లని,లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని దీనికి ఆచార్య జయశంకర్ గారే నిదర్శమని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధా నోపాధ్యాయులు అనంతరావు అన్నారు. ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ ఉపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తెలంగాణ కోసం ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ అవిశ్రాంతంగా, అలుపెరుగని పోరాటం చేశారని యాచక దశ నుండి శాసక దశగా తెలంగాణ మారాలన్న వారి కోరిక వారి మరణాంతరం సిద్ధించిందని,మా వనరులపై మాకు అధికారం కావాలి అన్న వారి ఆకాంక్ష సిద్ధించాలంటే తెలంగాణలోని వనరులన్నింటినీ వినియోగంలోనికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవ్లా, శ్రీశైలం ,నెహ్రూ,ప్రకాష్,శౌరి,లెనిన్,ప్రసాదరావు,సారయ్య,జహేదా బేగం,సురేష్,బాబురావు,అనిత విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

## పోక్సో కేసు లో ఒకరికి
## ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష
## రూ.11 వేలు జరిమానా.

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు06(నినాదం):** పోక్సో కేసు లో జిల్లాలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామానికి చెందిన కన్నం సాగర్ కు జిల్లా కోర్టు జడ్జి ఏడు సంవత్సరాల కఠిన కారా గార జైలు శిక్ష మరియు రూ.11 వేలు జరిమానా విధించారు. జిల్లాలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధి కన్నాల గ్రామానికి చెందిన కన్నం సాగర్ అనే వ్యక్తి అదే కన్నాల గ్రామానికి చెందిన బాలికను 2019 లో స్కూల్ కి వెళ్ళి ఇంటికి వచ్చే సమయంలో వెంటపడుతూ నిన్ను ప్రేమిస్తున్నాను,నాకు నువ్వు కావాలి అని వెం టపడి వేధించేవాడు. ఒక రోజు ఆ బాలిక తల్లి తండ్రులు పొలం పనికి వెళ్ళగా,జ్వరం వచ్చి ఇంట్లో ఒక్కతే ఉండగా, ఎవరు లేని సమయంలో నెరస్తుడైన కన్నం సాగర్ యింట్లోకి వచ్చి చూసి చేయి పట్టుకొని లాగి తన వద్ద పండమని, చున్నీ తీసివేసి ఛాతిపై చేయి వేయగా, బాలిక కేకలు వెయ్యడంతో కన్నం సాగర్ పారి పోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఉమాసాగర్ కేసు నమోదుచేసి పరిశోధన ప్రారంభించి విచారణ అనంతరం నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించారు. తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయగా, పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జి సునీత కోర్టులో కేసు విచారణలో ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు నేరం చేసినట్లు ఋజువుకావడతో అతనికి 7 సంవత్సరాల కాలం కఠినకారా గారా శిక్ష , రూ.11 వేల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసికూ ్యటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి.పి.కరుణాకర్ మరియు ఏసీపీ జి.కృష్ణ పర్య వేక్షణలోసాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సిఐ కె.ప్రవీణ్‌కుమార్, బసంతనగర్ ఎస్సై స్వామి, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.వెంకటేశ్వర్లు, పి.కోటేశ్వర రావులను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## జయశంకర్ జయంతి వేడుకలు



**మల్హార్ ఆగస్టు 06 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 91 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు ఇందులో కార్యదర్శి చేలక రాజ కరబర్ శ్రీకాంత్ అవేర్నేని పురుషోత్తం రావు సుంకు రాము లింగన్నపేట శివయ్య లింగన్నపేట రమేష్ రెవెల్లి లింగయ్య ,ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఎద్దు మృతి.

**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (నినాదం న్యూస్)** వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో బుధవారం పిడుగు పడి అదే గ్రామానికి చెందిన లోబడే బాబురావు ఎద్దు మృతి చెందింది. పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా సాయంత్రం ఒక్కసారిగా మెరుపులు ఉరుములతో కూడిన పిడుగు పడటంతో ఎద్దు అక్కడిక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవంపై
## మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం



**హుజూర్ నగర్ ఆగస్టు 06 ( నినాదం )** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారించుటగాను 11న ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ ఆఫ్ టాబ్లెట్ 200 ఎంజి ఇవ్వాలన్నారు .మరియు 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ ఒక టాబ్లెట్ 400 mg ఇవ్వాలన్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజన అనంతరం టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు .ముందు రోజు వేసుకుని పిల్లలకు తేదీ 18.08.2025 రోజున టాబ్లెట్స్ వేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలో మరియు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో లోని విద్యార్థులం దరికి ఇవ్వడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,ఎంఈఓ చైత్రూ నాయక్ , డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ఏపిఎం సురేష్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు



**మిర్యాలగూడ ఆగస్టు 6 ( నినాదం):** మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్‌కార్యాలయంలోతెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం అయన చిత్రపటా నికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు. మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించ డానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జునచారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, డి. వెంకటేష్ ,గుడిసె దుర్గప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకిరెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, మునినాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, కొత్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్రచారి, గౌతమ్, జిడిఆర్ జానీ, గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్ననాయక్, షేక్ ఫయాజ్ ఉన్నారు.

## వాడ వాడల ప్రొఫెసర్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 6( నినాదం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అల్వాల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ మరియు ఉద్యమకారుడు బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు మాజీ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ సాధనలో కీలకమైన వ్యక్తి అని రాష్ట్ర సాధనకు ఎన్నో త్యాగాలు చేసి రాష్ట్రం సిద్ధించే తరుణంలో మరణించడం బాధాకరమని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కౌలు రైతు
## ఆత్మహత్య కేసులో
## నిందితుడు సురేష్
## అరెస్ట్
### 14 రోజుల రిమాండ్
### పరకాల సబ్ జైల్ కు తరలింపు

**మంగపేట, ఆగస్టు 06 ( నినాదం ) :** మండలంలోని కమలాపురంకు చెందిన పరమాత్ముల సమ్మయ్య అనే కౌలు రైతు ఆత్మహత్య కేసులో కమలాపురంకు చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమాని వేమా సురేష్ ( 48 ) ను బుధవారం అరెస్ట్ చేసినట్లు మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి తెలి పారు. బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై టీ.వీ.ఆర్ సూరి మాట్లాడుతూ కమలాపురంకు చెందిన కౌలు రైతు పరమాత్ముల సమ్మయ్య ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వేమా సురేష్ ను బుధవారం అరెస్ట్ చేసి ములుగు కోర్టులో హాజరుపర్చగా నిందితుడు వేమా సురేష్ కు 14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ విధిస్తూ ములుగు కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీంతో నిందితుడు వేమా సురేష్ ను రిమాండ్ నిమిత్తం పరకాల సబ్ జైల్ కు తరలించినట్లు తెలిపారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు




**చింతపల్లి, ఆగస్టు 6( నినాదం) :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులను అరెస్టు చేయడం దురదృష్టకరమని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో బుధవారం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పిలుపునిచ్చిన ఏఐటీయుసీ ధర్నాకు హాజరు కాకుండా ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. వంట బిల్లులు 4,5 నెలలు పెండింగ్ ఉన్నాయని, వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తల్లి పాలు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది.
### తల్లిపాల వారోత్సవాల సందర్భంగా భారీ అవగాహన ర్యాలీ.
### మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం)** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో సీతారామయ్య నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ దాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను వివరించాడు. తల్లి పాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారం అందించడంతోపాటు, వారి ఎదుగుదలకు, అభివృద్ధికి, రోగనిరోధక శక్తిని పెంపొందించుటకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. తల్లి పాలు శిశువు యొక్క రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధులనుండి రక్షిస్తుంది. ఇది తల్లి, బిడ్డ మధ్య బంధాన్ని ఏర్పరచడంలో కూడా సహాయపడుతుంది అనిమాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి డాక్టర్ సెహనాజ్, కళాశాల నర్సులు, టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో మెరుగైన
## వైద్య సదుపాయాలు కల్పించాలి
### డి.యం.హెచ్ ఓ పి చంద్రశేఖర్‌కి వినతి పత్రం అందించిన బి ఆర్ యస్ నాయకులు



**హుజూర్ నగర్ ఆగస్టు 6 (నినాదం ):** నేరేడుచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ తనిఖీ కి వచ్చిన డి.యం. హెచ్.ఓ పి.చంద్రశేఖర్‌కి వినతిపత్రం అందించిన బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్‌లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎప్పుడు ఎన్‌యస్ బాటిల్‌లాంటి చిన్నచిన్న ఎక్విప్మెంట్ అందుబాటులో ఉంచాలని దవాఖానలో లేని పరిక రాలను వెంటనే ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. గతంలో ఈ దవాఖా నలో 80 శాతం సాధారణ ప్రసవాలు జరిగితే,నేడు ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు. మందులు ప్రైవేట్‌లో తెచ్చుకో వాల్సిన పరిస్థితి ఉందని డైరెక్ట్ గా అధికారులే స్టాక్ లేదు ఏది కావాల న్నా బయటనుండి తెచ్చుకోవాలి అని పేషంట్లతో అనడం చాలా బాధాకరం అని అటువంటి సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకో వాలి అని డి.యం. హెచ్.ఓ నీ కోరారు. కార్యక్రమంలో బిఆర్ యస్ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు యస్కే హుస్సేన్ సారెడ్డి సుబ్బారెడ్డి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ఆవిష్కరణ

**నేరేడుచర్ల ఆగస్టు 06(నినాదం):** శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వారోత్సవాల గోడ పోస్టర్ ను బుధవారం నేరేడుచర్ల రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సురిగి సైదులు గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జై గౌడ్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ...కళ్ళు గీస్తే ఏమొస్తుంది కొడితే గోల్కొండ కిల్లాని కొట్టాల నే లక్ష్యంతో కేవలం 12 మంది సైన్యంతో మొదలుపెట్టి 12వేల సైన్యాన్ని తయారు చేసుకొని మొగులు సామ్రాజ్యాన్ని అష్టగతం చేసుకొని గోల్కొండ కిల్లాని ఏడున్నర నెలల పాటు ఏలి 21 కోటల్ని కట్టించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ది అని కొనియాడారు. జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీకున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జయంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జైగౌడ సంగం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు



రామకృష్ణ,జై గౌడ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు,జై గౌడ సంఘం హుజూర్ నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు నారగోని రఘురామకృష్ణ,నేరేడుచర్ల మండల యూత్ అధ్యక్షులు కాసాని నాగరాజ్,భరత్,వీరయ్య, నాగభూషణ్,నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టి

# 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 6 (నినాదం) : బీసీ రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ఆమోదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన కాంగ్రెస్ మహాధర్నాలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు ఎంతటికైనా పోరాడుతామని అన్నారు. బిసి రిజర్వేషన్లు సాధించే వరకు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ




రిజర్వేషన్ల కల్పనలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ మహాధర్నాలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐసిఎంఆర్ ద్వారా ఆశ కార్యకర్తలకు శిక్షణ పూర్తి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

ఖమ్మం, ఆగస్టు 6(నినాదం):ఐసిఎంఆర్ ద్వారా శిక్షణ పొందిన ఆశాకార్యకర్తలు స్థానికంగాఉండే ప్రజలకు మరింత ఆరోగ్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. బుధవారం స్థానిక డి ఎం హెచ్ వో కార్యాలయంలో స్ఫూర్తి మీటింగ్ హాల్ లో మధ్యాహ్నం 2గంటలకు 3రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ఈరోజు ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడంతో పూర్తి కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గత మూడు రోజులుగా ఎంపికచేసిన పి.హెచ్.సి.ల నుండి ఆశకార్యకర్తలకు ఉదయం 9 నుండి సాయింత్రం 4 గంటల వరకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీం డా.డి.ఆర్. స్వాతి, ప్రాజెక్ట్ సైంటిస్ట్, డాక్టర్ రోహిత్ గగ్రా, ప్రాజెక్ట్ కన్సల్టెంట్‌లు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా రేపటి నుండి ఒక్కొక్క ఆశ కార్యకర్తతో పాటు శిక్షణ పొందిన ఐ.సి.ఎం. ఆర్. సర్వేయర్లు ఆ పరిధిలోని గృహములను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు సందర్శించి



హైపర్‌టెన్షన్, మధుమేహం వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారా, లేదా, వ్యాధి కంట్రోల్‌లో వుందా, లేదా, జీవనవిధానాలు మార్చుకున్నారా, లేదా మందుల డోస్ తగ్గిందా పెరిగిందా తెలుసుకొని సలహాలు, సూచనలు ఇవ్వాలని, మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని, నిరాశ, నిస్పృహలకులోను కావద్దని, మంచి పోషకాహారం తీసుకోవాలని, సరిపడా నిద్రపోవాలని, అవసరం మేరకు విశ్రాంతి తీసుకోవాలని పేషంట్లకు తెలియజేయాలనీ, సర్వేయర్లు సేకరించిన డాటా ను ఐ.సి.ఎం.ఆర్. విశ్లేషణ చేసి మార్గదర్శకాలు అందిస్తారని, సర్వే సమయంలో అవసరమైనవారికి పరీక్షలు కూడా నిర్వహిస్తారని,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతిబాయి తెలిపారు. 3రోజులుగా శిక్షణ ఇచ్చిన రాష్ట్ర శిక్షకులను అభినందించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, హెల్త్ ఎడుకేటర్ మురళీ, డి.డి.ఎం. నాగరాజు, డాటా ఎంట్రీ ఆపరేటర్ చారి, ప్రాజెక్ట్ క్వాలిటీ సూపర్‌వైజర్ మాలతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతో ప్రతి పేదవాడికి న్యాయం



ఖమ్మం, ఆగష్టు 06(నినాదం):ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని యువజనకాంగ్రెస్‌నాయకుడు బానోత్ కోటేష్ నాయక్ అన్నారు.బుధవారం ఖమ్మం నియోజకవర్గం పరిధి లోని రఘునాథ్‌పాలెం మండలంలోని బాధ్యతండ గ్రామంలో ప్రభుత్వం నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అధికారుల చేత అందించారు.ఆయన మాట్లాడుతూ మన ఖమ్మం శాసనసభ్యులు,మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫార్సు మేరకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రియతమ నాయకులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధులు సీఎంఆర్ఎఫ్ నుండి బాధ్యతండ గ్రామానికి చెందిన సునావత్ చిట్టికి రూ.38 వేల చెక్కు మంజూరు చేయడం సంతోషమన్నారు. ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో పార్టీలకు అతీతంగా మన ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వ రావు నిత్యం ప్రజల కోసం పాటుపడుతూ సన్న బియ్యం కొత్త రేషన్‌కార్డులు గృహజ్యోతి కింద ఉచిత కరెంటు రైతు భరోసా కింద ఎకరానికి రూ.6 వేలు ఇందిరమ్మ ఇల్లు ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు ప్రజలకు అంది స్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజాప్రభుత్వం కావున గ్రామంలో యువకులు గ్రామస్తులందరూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ప్రజా ప్రభుత్వంలో గ్రామసర్పంచిని ఎంపిటీసీ జెడ్పిటిసిని గెలిపించుకోవాలని వారు ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు లక్ష్మనాయక్, దేవిలాల్ నాయక్, శరత్ నాయక్, సుమన్, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్‌కు ఘన నివాళులు



ఖమ్మం, ఆగష్టు 6(నినాదం): ప్రొ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఖానా పురం విద్యుత్‌శాఖలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలం గాణ జాగృతి రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లా డుతూ స్వరాష్ట్ర సాధనకోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత,తెలంగాణ ఉద్యమ భావజలం కలిగిన వ్యక్తి ప్రొ" జయశంకర్ సార్ . అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని జరుపుకోవడం మాకెంతో ఆనందక రంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాబు నాయక్, మేడిదల మల్లేష్ యాదవ్, జి నరేష్, మరికంటి బాలకృష్ణ, అడ్వకేట్ హరి నాయక్, శ్రావణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



ఖమ్మం, ఆగష్టు 06(నినాదం): ఖానాపురం విద్యుత్ శాఖ ఆవరణంలో ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసంఘంసభ్యులు పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ స్టేట్ కమిటీ సభ్యుడు బి బాబు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ అని 2014లో మొట్టమొదటి విగ్రహం ఖమ్మం ఖానాపురం హవేలి విద్యుత్ శాఖలో ప్రాంతంలో నెలకొల్పబడిందని అది మాకెంతో సంతోషంగా ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎం రాధాకృష్ణ, ట్రెజరర్ సాంబశివరావు, డిఈఎన్ నాగరత్నం,ఎడిఇ జి. కవిత ఏఈలు పివి అప్పారావు, జి మధు, ఎస్ కృష్ణవేణి, ఆర్టిషన్ ఎస్ సురేందర్ రెడ్డి, ఏఈ, ఏడిఈ, డిఈ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో ప్రొ.జయశంకర్ జయంతి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామా బాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.క్రిష్ణమోహన్ పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ సార్ చూపిన బాటలో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరావు, డా.కిషోర్ కుమార్, ఏడి మధుసూదన్ రావు, సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, గంగాధర్ , వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన



వైరా ఆగస్టు 6 (నినాదం): ఖమ్మం గాంధీ చౌక్ వర్తక సంఘం (చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం) లో జరిగిన జాతీయ స్థాయిఆల్ స్టైల్‌కరాటే , కుంగ్ ఫూ చాంపియన్ షిప్ 2025 లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు వివిధ కేటగిరీలలో పాల్గొని ఓవరాల్ కరాటే ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోవటం జరిగింది. కరస్పాండెంట్ డా. పి. భుమేష్‌రావు డైరెక్టర్ కుర్రా సుమన్ జాతీయ స్థాయి కరాటేలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ప్రత్యే కంగా అభినందించారు.వివిధ కేటగిరీలలో పాల్గొని మెడల్స్ సాధించిన మావిద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధిం చిన విద్యార్థులు టి. గౌతమ్, ఎ.అమృత, బి. భాను ప్రకాష్, ఎమ్. డియోన్, బి.శ్రావణ్, పి. కినిత్, పి.సాయి దీక్షిత్, డి.ధీరజ్, ఎమ్.భవ్యశ్రీ, వి. ప్రణవిదీష్ సిల్వర్ మెడల్ సాధించిన విద్యా ర్థులు .. సిహెచ్.శ్రీక, కె.మణికంట, వి. నవన నిశీత్, ఎన్. జోషిత,వి.పవన్ రెడ్డి, ఎమ్.రిధిమ, కె.ఉషశ్రీ, ఎ.రాహుల్ రెడ్డి. బ్రోన్జ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎస్కె. ముషాహిద్, ఎమ్.ఫైసి, కె.సాత్విక్, సిహెచ్. జస్వంత్ కృష్ణ, ఎస్కె. అష్రఫ్, ఐ.అక్షర,ఎ.సాయి శ్రీనిజ, జి.నాగ ఉత్తేజ్ రెడ్డి, సిహెచ్.గౌతమ్, డి.సాత్విక, ఎస్.ఉపేక్ష, ఎన్.ఆదిత్య, వి.ఉదయ్ మహేందర్ రెడ్డి.ఎ.నిశాంత్, కె.సహస్ర, టి.పాన్య శ్రీ, సిచ్.నిరంజని,సిచ్. మయుక్తిక, ఎ.పార్థు సారథి. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధకళ, అలాంటి యుద్ధకళను పాఠశాలలో ప్రవేశపెట్టి కరాటే కోచ్‌సహాయంతో విద్యార్థులు ఎంతోక్రమశిక్షణగా ఓర్పుతో సాహసోపేతమైన కరాటేను నేర్చుకోవటమే కాకుండా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని వివిధ పథకాలను సాధించడం నిజంగా అభినందనీయ మన్నారు.ప్రస్తుత పరిస్థితులలో ఈ కళ బాలి కలకు అత్యసవరం కాబట్టి ప్రతిబాలిక తమని తాము రక్షించుకోవడానికి కరాటే విద్య చాలా ఉపయోగపడుతుందని మాట్లాడారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్.పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ పాఠశాల ప్రిన్సిపాల్ షాజీమా థ్యూ, ఎ ఓ నరసింహరావు, మరియు కరాటే మాష్టారు మెహబూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ముదిగొండ, ఆగస్టు6 (నినాదం): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాల యంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య మృతి పట్ల పొంగులేటి సంతాపం



ముదిగొండ, ఆగస్టు 6 నినాదం) : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. ప్రజా హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన కమ్యూనిస్టు యోధుడిగా అయోధ్య ఎప్పటికీ గుర్తుండిపోతారని పేరొన్నారు. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భావిస్తూ, కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్టు



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో ఎండు గంజాయిని తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేశారు.బుధవారం తెల్లవారుజామున నగర శివారులోని అర్సపల్లి శివారులో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు రూట్ వాచ్ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి వస్తున్న టిఎస్ 33సి 1393 కారును తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కారులో 2.100 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న హైద్రాబాద్ లోని బహదూర్ పురకు చెందిన మహ్మద్ మునావర్, బాలాపూర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్, చాంద్రాయణ గుట్ట కు చెందిన అమీర్ పాషాతోపాటు నిజామాబాద్ నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, కారును, గంజాయి సీజ్ చేశారు. సీజ్ చేసిన కారును గంజాయిని, నలుగురిని విచారణ కోసం ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ కు అప్పగించారు. ఈ దాడిలో ఎస్ ఐలు రామ్ కుమార్, చారితోపాటు సిబ్బంది హమీద్, శివా, రాజన్న, భీమన్న, ఆశన్న, రామ్ బచన్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

నూతన సబ్ కలెక్టర్‌ను కలిసిన

## మీడియేషన్ కమిటీ ప్రతినిది



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : ఆర్మూర్ నూతన మొదటి సబ్ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ అభిజిత్ మాల్వి యాను ఆర్మూర్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా మె మొంటో శాలువాతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపి స్వాగతంపలికారు. అనంతరం మీడియేషన్ కమిటీ ప్రతినిధి లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ ఆర్మూర్ సబ్ డివిజన్ లోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకి అవసరమైన మెరుగైన సేవలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియేషన్ ప్రతినిధి బాబాగౌడ్ లు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీలు పొందిన ముగ్గురు వివిధ కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు డివిజనల్ మేనేజర్ నగేష్ చెక్కులు పంపిణీ చేశారు. బుధవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో న్యాల్ కల్ రోడ్డులోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో బస్వంత్ నగేష్ 3,02,000, శ్యాంగౌడ్ 3,12,00, రాజుబాయ్ 3,48,00 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భీమా అవసరమని అన్నారు. భవిష్యత్తు తరాలకు, ఆర్థిక అవసరాలకు బీమా తప్పనిసరి అని తప్పకుండా బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సౌందర్య,అసిస్టెంట్ మేనేజర్ అంకం సరోజినీ దేవి, స్టాఫ్ జ్యోతి, భాను ప్రియా, డెవలప్మెంట్ ఆఫీసర్ గాండ్ల సవిత, ఏజెంట్లు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం

## పర్యావరణాన్ని రక్షిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : పెరుగుతున్న కాలుష్యన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం పోచమ్మ గల్లీ రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మట్టి గణపతి ఎమ్మెల్యే ధన్ పాల్ విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ54 అడుగులతో తెలంగాణలో అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినందించారు. బ్రిటీష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనమన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ,నిష్టలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్‌కిరణ్,బిజెపి జిల్లాఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ,మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్,పల్నాటి కార్తీక్,బాబీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిపై కేసులు నమోదు



వైరా ఆగస్టు 6 (నినాదం): వైరా పట్టణములోని పలు కాలనీ లలో రహదారులకు అడ్డముగా ఇసుక, కంకర ఇతర వస్తువులు అడ్డముగా ఉంచి ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఆటంకము కలిగిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు తెలిపారు.పట్టణములోని హనుమాన్ బజారు, సత్రం బజారు,గాంధీ నగర్లోని వివిధ కాలనీలలో గృహ నిర్మాణాల నిమిత్తం పలువురు రోడ్లపైన ఇసుక, కంకర,సెంట్రింగ్ ఇతర వస్తువులు రహదారులపై ఉంచి నిర్మాణాలు కొనసాగిస్తూ వాహనాలు, మనుషుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని కాలనీ వాసుల పిర్యాదులపై 10 మంది పై సిటీ పోలీస్ అక్ట్ క్రింద కేసులు నమోదు చేశారు,ఎవరైనా రహదారులపై వసు వులు, వాహనాలను అడ్డముగా నిలిపి ప్రజా సౌకర్యానికి భంగం కలిగించినట్లయితే సిటీ పోలీస్ అక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## అయోధ్య చారి మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట, ఆగస్టు 6(నినాదం): రాష్ట్ర సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ్ అయోధ్య చారి బుధవారం ఉదయం సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం పట్ల అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అయోధ్య చారి అందించిన సేవలు చిరస్మరణీయమైనవని ప్రజా హక్కుల పరిరక్షణ కోసం దాదాపు 40 ఏళ్లుగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని, ఆయన మరణం సీపీఎం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మరణం తనను వ్యక్తిగతంగా కలచివేసిందని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపాన్ని తెలియజేశారు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) : రైతు ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అటవిశాఖ ఉన్నతాధికారులకు బంజారా సేవా సంఘం బుధవారం ఫిర్యాదు చేశారు. బైరాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పోడు భూమిలో వేసిన పంటపైన మందు పిచికారీ చేసి ప్రకాష్ అనే గిరిజనుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోవానికి కారకులైన అధికారులపై చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఎఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో అటవీ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేశారు. మోపాల్ మండల మాజీ జడ్పీటీసీ నరేష్ నాయక్ సారథ్యంలో మోపాల్ మండల గిరిజనులు ప్రకాష్ ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని దక్షిణ మండలం అటవీ శాఖ అధికారి రాధిక కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మాజీ జడ్పీటీసీ నరేష్ మాట్లాడుతూ మంగళవారం మోపాల్ మండలంలోని బైరపూర్ గ్రామనికి చెందిన ప్రకాష్ మోజిరామ్ నాయక్ తండా వద్ద తరాతరలుగా పోడు భూమలో సాగు చెస్తున్నారని గత ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇవ్వటంతో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు గిరిజన హక్కుల చట్టాన్ని ఉల్లంగిస్తూ అటవీ అధికారుల బృందం పంటలను నాశనం చేయడం సమంజసం కాదన్నారు. మొక్కజొన్న పంటపై గడ్డి



మందు (హీర్బేడ్) పిచికారీ చెసి ప్రకాష్ కుటందానికి తీవ్ర నష్టం కలిగించారన్నారు. దీనిని జీర్ణించుకోలేక అటివిశాఖ అధికారుల తీరును నిరసిస్తూ అక్కడే ఉన్న గడ్డి మందును సేవించి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్, ప్రధానకార్యదర్శి కేతావత్ పీర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయులు అందరివాడు

కమిటీలో చిచ్చు రగిలిస్తే ఏమి లాభం

మీడియా ముసుగులో బెదిరిస్తే బెదిరే ప్రసక్తిలేదు

మొగళ్ళపల్లి శాండ్ రీచ్ కమిటీ వెల్లడి

### రేజింగ్ కాంట్రాక్టర్‌పై ఎల్లో మీడియా అక్కసు



కొత్తపల్లి రామాంజనేయులు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): మొగళ్ళపల్లి ఇసుక ర్యాంపు రేజింగ్ కాంట్రాక్టర్ రామాంజనేయులుపై ఎల్లో మీడియా పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తోందని ఆఇసుక రీచ్ కమిటీ సభ్యులు ఆరోపించారు. ఆమేరకు కమిటీ అధ్యక్షురాలు వర్సా వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు శ్యామల ధనలక్ష్మి, కార్యదర్శి సపకా నాగమణి తదితరులు మాట్లాడుతూ కొందరు విలేకరులమని బయట ప్రాంతాల నుంచి వచ్చి అవగాహన లేక అసంతృప్తితో ఉన్న ఒకరిద్దరు సభ్యులకు వారే స్క్రిప్టు చెప్పి దానిని రికార్డు చేసి వార్తలుగా పబ్లిష్ చేస్తే అబద్ధం నిజమవుతుందా? వాటిని అధికారులు నమ్ముతారా అని ప్రశ్నించారు. తమ సొసైటీ సభ్యుల నడుమ చిచ్చు రగిలించే ప్రయత్నాలు ఎల్లో మీడియా మానుకుంటే మంచిదని హితవు పలికారు. కమిటీ సభ్యుల నడుమ గొడవలు పెట్టి ఇసుక ర్యాంపు నడవకుండా నిలిపివేస్తే వారికి వచ్చే లాభమేంటో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. గిరిజనులకు ఉపాధిగా ఉన్న ఇసుక ర్యాంపులో అక్రమాలు జరుగుతున్నాయని,రేజింగ్ కాంట్రాక్టర్ రామాంజనేయులు ఆ అక్రమాలకుమూలమని కత్తిగట్టినట్లు ఆయనపై కొన్ని పత్రికలు, చానల్స్‌వారు ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ఏమి ఆశించి తమ ర్యాంపు మీద పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారో అధికారులు, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కక్షగట్టినట్లు ఆయనపై దుష్ప్రచారం చేసినా ఎవరూ నమ్మరనిచెప్పారు. గిరిజన గ్రామాల ప్రజలతో ఆయనకు అనుబంధం ఈనాటిది కాదని, ర్యాంపుకి ముందు నుంచే ఆయన చింతకుంట రైతుక్లబ్ చైర్మన్‌గా, తెలుగుదేశం పార్టీ నాయకుడుగా తమకు సుప రిచితుడు అన్నారు. గిరిజనులకు ఏ అవసరం వచ్చినా, ఆపద వచ్చినా అధైర్యపడకండి నేనున్నా అని ముందు నడిచి ఆ ఆపద లేదా అవసరం నుంచి గట్టెక్కించే మంచి మనిషి రామాంజనేయులు అన్నారు. అలాంటి ఆయన తమకి ఏ విధంగా అన్యాయం చేస్తారని అన్నారు. ఒకవేళ అన్యాయం చేస్తే తాము మౌనంగా ఉన్నా మిగతా సభ్యులు ఊరుకుంటారా అన్నారు. లోకల్ మీడియా మౌనంగా ఉంటుందా అన్నారు. ర్యాంపులో 95 శాతం సభ్యులు ఆయనకు సపోర్టుగా ఉన్నారని వెల్లడించారు. తన సేవలతో ఆయన అందరి అభిమానాలు పొందుతుంటే కొందరు జీర్ణించుకోలేక ర్యాంపుని అడ్డం పెట్టుకొని ఆయనపై అక్కసు వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బయట ప్రాంత మీడియా మిత్రులు మొగళ్ళపల్లి ఇసుక ర్యాంపుపై దుష్ప్రచారం మాని మీకేమైనా అనుమానాలు ఉంటే ర్యాంపుకి రండి. లోకల్ మీడియా సమక్షంలో చర్చిద్దామని విజ్ఞప్తి చేశారు. మీడియా అంటే తమ కమిటీకి, రేజింగ్ కాంట్రాక్టర్లకి సంపూర్ణ గౌరవం ఉందన్నారు.

# నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

**ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**

**'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం**

**40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారు : చంద్రబాబు**

**వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**





**అమరావతి, ఆగస్ట్6(నినాదం):** రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు- సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

## సమాచార హక్కు బ్రోచర్ విడుదల



**విజయవాడ, ఆగస్ట్6(నినాదం):** సమాచార హక్కు 2005 ను పురస్కరించుకొని స్టేట్ లెవెల్ పోటీల బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శామ్యుల్ జోనాథన్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్య వారు ఏర్పాటు-చేసిన కాలేజీ, ఎన్ ఆర్ సి, జోనల్ మరియు స్టేట్ లెవెల్ వ్యాసరచన, వకృత్వ, డిబేట్ మరియు క్విజ్ పోటీ-లను నిర్వహిస్తున్నారు. స్టేట్ లెవల్ పోటీ-లు ఆగస్టు 11, 2025న ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్యాముల్ జోనాథన్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని స్టేట్ లెవెల్ పోటీ-లలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ?? ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, కన్వీనర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, కో కన్వీనర్, డాక్టర్ కొల్లేటి రమేష్ మెంబర్స్ డాక్టర్ యుగంధర్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## పీ4 కార్యక్రమంలో మేము సైతం

**నిరుపేదల కోసం ముందుకు వచ్చిన ఐ ఆస్పత్రి యాజమాన్యం**



**విజయవాడ, ఆగస్ట్6(నినాదం):** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమంలో మేము సైతం అంటూ వ్యక్తిగతంగా కొందరు.. సంస్థలు పరంగా మరికొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా నిలిచి.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు శాయశక్తులా కృషిచేస్తామంటూ నగరంలోని పుష్పా సెంటర్‌లోగల అమరావతి ఐ హాస్పిటల్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. శైలజ కేతినేని కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి ప్రతిజ్ఞా పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పిలుపునకు స్పందించి ప్రతిరోజూ వ్యక్తులు, సంస్థలు కలెక్టరేట్‌ను సందర్శించి.. పీ4లో భాగస్వా ములవు తామని ముందుకొస్తున్నారని, పేదలను ఆదుకునేందుకు మానవత్వంతో ముందు కొస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మార్గదర్శిగా అందించే చేయూతతో ఓ పేద కుటుంబం ఉన్నతంగా ఎదిగితే అప్పుడు కలిగే ఆనం దం వెలకట్టలేనిదని భావించి ముందు కొచ్చిన అమరావతి ఐ హాస్పిటల్ యాజమా న్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రి పేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలను అందిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పీ4లో భాగం కావడం ఆనందం కలిగిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొ న్నారు. కార్యక్రమంలో అమరావతి ఐ హాస్పిటల్ బ్రాంచ్ హెడ్ కోటిరత్నం పాల్గొన్నారు.

## పులివెందులలో హైటెన్షన్..

**టీడీపీ నేత బీటెక్ రవి సంచలన సవాల్**



**పులివెందుల, ఆగస్ట్6(నినాదం):** కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక ప్రచారంలో ఉద్రిక్తత చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్వతంత్ర అభ్యర్థి సురేశ్ తో పాటు వైసీపీ ఎమ్మెల్సీ రమేశ్ కారుపై దాడులు జరిగాయి. అయితే ఈ దాడులు టీడీపీ నేతలు చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పులివెందులలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా టీడీపీ శ్రేణులు గొడవ చేసి తమ వాళ్లపై దాడులు చేశారని పలువురు వైసీపీ నేతలు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత బీటెక్ రవి స్పందించారు. తాము చేసినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. జగన్ సొంత మీడియాతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కనంపల్లె, కొత్తపల్లె ప్రచారానికి వైసీపీకి అనుమతి ఉందని, నల్లగొండువారిపల్లెలో టీడీపీ ప్రచారానికి పోలీసులు అనుమతి ఇచ్చారని తెలిపారు. వైసీపీ నేత వేల్పుల రాము టీడీపీ ఏజెంట్ల దగ్గరికి వచ్చి ప్రలోభాలతో ఒత్తిడి చేశారని ఆరోపించారు. దీంతోనే పరస్పరదాడులు జరిగాయని, టీడీపీ కార్యకర్తను వేల్పుల రాము కులం పేరుతో దూషించారని చెప్పారు. తమ అధినేతపై ఇష్టానుసారం మాట్లాడితే ఉపేక్షించమని బీటెక్ రవి హెచ్చరించారు.

# జివిఎంసిలో వైకాపాకు షాక్

**స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి గెలుపు**

**10 స్థానాల్లో కూటమికి 9..వైకాపాకు ఒకటి**



**విశాఖపట్నం, ఆగస్ట్6(నినాదం):** విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకోగా, బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ-ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను -కై-వసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ పక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు- తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## పొలాల్లోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు

**విద్యార్థులకు తప్పిన ప్రమాదం**



**ముదినేపల్లి, ఆగస్ట్6(నినాదం):** ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెద్దకామనపూడిలో పెద్దప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో స్కూలు పిల్లలు క్షేమంగా బయపటడ్డారు. ప్రైవేటు- పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. స్టీరింగ్ రాడ్ విరగడంతో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు వెంటనే స్పందించి బస్సు అద్దాలు పగలగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 27 మంది విద్యార్థులు ఉన్నారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**సమష్టి కృషి, పటిష్ట భాగస్వామ్యంతో**

**స్నేహపూర్వక వాతావరణం**

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి**




**విజయవాడ, ఆగస్ట్6(నినాదం):** బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కృషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. బుధవారం కానూరులోని రీజనల్ -ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం- 2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు, ఈగల్ క్లబ్స్, యాంటీ- ర్యాగింగ్ కమిటీ-లు, శక్తి కమిటీ-లు తదితరాలతో పాటు- ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు. అనాథ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటు-న్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీ-లు తప్పనిసరిగా ఏర్పాటు-చేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ. 4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశం చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఫన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ- సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ- లేబర్ కమిషనర్ ఆశారాణి, సీడీపీవోలు, ఎంఈవోలు, డీసీపీయూ సిబ్బంది, వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పౌరుషానికి సంబంధించిన ఎన్నిక ఇది

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి**




**వైఎస్సార్ జిల్లా, ఆగస్ట్6(నినాదం):** కడప ఎస్పీని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కలిశారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అరాచకాలపై ఫిర్యాదు చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. నిన్న వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడికి సంబంధించి కూడా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం సతీష్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇది పులివెందుల పౌరుషానికి సంబంధించిన ఎన్నిక. టీడీపీ నేతల ఆగడాలను అంతులేకుండా పోతోంది. దాడులకు పాల్పడుతూ మా శ్రేణులను రెచ్చగొడుతున్నారు. టీడీపీ దాడులకు భయపడేది లేదు. ఏ క్షణంలోనైనా మమ్మల్ని అరెస్ట్ చేయొచ్చు. తర్వాత మా కేడర్‌ను అరెస్ట్ చేయొచ్చు. మాపై దాడులు చేసినా.. మా ప్రాణాలు లేకుండా పోయినా.. మా ఆడవాళ్లు ముందరుండి ఎన్నిక నడిపిస్తారు. పులివెందుల మహిళల చేతుల్లో ఎన్నిక బాధ్యత పెడుతున్నాం. గ్రామాల్లో మగాళ్లను తరిమేసినా మా ఆడవాళ్లు ఎన్నికను గెలిపిస్తారు" అని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు సురేష్ కుమార్‌రెడ్డి, అమరేశ్వర రెడ్డిపై దాడి అమానుషమన్నారు. వివాహానికి వెళ్తున్న వీరిపై టీడీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేశారు. వారిని చంపాలని అధికార పార్టీ నాయకులకు చెందిన అనుచరులు దాడులు చేశారు. శాంతియుతంగా ఉన్న పులివెందులలో అరాచకాలు సృష్టిస్తున్నారు. పులివెందులలో భయాందోళనలకు గురి చేసేలా అల్లర్లు చేస్తున్నారు. దాడి చేసిన దుండగులపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవు" అంటూ సతీష్‌రెడ్డి మండిపడ్డారు. "ఇవాళ మళ్లీ దాడులు చేసిన వాళ్లే ఉదయం రసూల్ అనే వైఎస్సార్‌సీపీ నాయకుడిపై దాడికి ప్రయత్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలి. ఎటువంటి అల్లర్లకు ఆస్కారం లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులపై బైండోవర్ పెడతామని బెదిరిస్తున్నారు. టీడీపీ నాయకుల మాట విని దాడులు చేస్తే చూస్తూ ఊరుకుని కూర్చునే వారు లేరు. గత ప్రభుత్వ హయాంలో అన్ని ఎన్నికలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించారు. అనవసరమైన నిందలు, ఆరోపణలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారు.

**ప్రభుత్వం అండగా ఉందని దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం: సతీష్రెడ్డి**

..2019 నుండి 24 వరకు జగన్ సీఎం గా ఉండగా ఎప్పుడూ ఇలా జరగలేదు. టీడీపీ నాయకులు స్వేచ్ఛగా తిరగలేదా?. రాంగోపాల్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా నిలబడితే ఎక్కడైనా గొడవలు జరిగాయా?. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మద్యం స్కాం అంటూ విష ప్రచారం చేస్తున్నారు. వెంకటేష్ నాయుడు అనే వ్యక్తి అందరితో ఫోటోలు దిగారు. టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులతో అనేక ఫోటోలు ఉన్నాయి. కేవలం జగన్ తో ఫోటో దిగితే తమకు సంబంధించిన వ్యక్తి ఎలా అవుతాడు?. ఎల్లో మీడియా లో విష ప్రచారం తగదు. దుష్ప్రచారం తో ప్రజలను నమ్మించాలని చూస్తే ప్రజలు అన్ని గమనిస్తూనే ఉంటారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు స్వచ్ఛందంగా జగన్ పర్యటనకు తరలివస్తున్నారు" అని సతీష్‌రెడ్డి అన్నారు.

# పులివెందులలో పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ


**శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**



**విశాఖపట్నం, ఆగస్ట్6 (నినాదం):** పులివెందుల్లో వైఎస్సార్‌సీపీ నేతలపై టీడీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని కూటమి సర్కార్ పట్టపగలే ఖూనీ చేసిందన్నారు. నల్లగొండువారిపల్లెలో ప్రభుత్వ అండతో రెచ్చిపోయిన టీడీపీ గూండాలు.. చివరికి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై కూడా దాడికి దిగడం దారుణమని బొత్స అన్నారు. ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా..?. వైఎస్సార్‌సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురిపైన దాడులు చేశారు. వాహనాలను ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి నిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారు. టీడీపీ గూండాల దాడులకు పోలీసులు మద్దతిస్తున్నారా?. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా.? నియంత పాలనలో ఉన్నామా.?" అంటూ బొత్స నిలదీశారు. "సీఎం చంద్రబాబు ఈ ఘటనకు బాధ్యత వహించాలి. పులివెందుల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. వైఎస్సార్ జిల్లా: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో మేము ముందుగా చెప్పినట్లే టీడీపీ అరాచకాలు ప్రారంభమయ్యాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "వరుసగా బైండోవర్ కేసులు, కౌన్సిలింగ్ అంటూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను స్టేషన్లకు పిలిపిస్తున్నారు. మా వాళ్ళపై ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారు. పులివెందులలో హింస చెలరేగిపోతోంది" అంటూ రాచమల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం వైఎస్ జగన్‌ను ఓడించాం అని చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారు. నిన్న మా వాళ్లు పెళ్లికి వెళ్తే దాడులకు దిగారు. హత్యాయత్నం చేశారు. అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రజలని ఓటింగ్‌కి రాకుండా చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. 16 మందిపై హత్యాయత్నం కేసు పెట్టమన్నారు. వాళ్లను అరెస్ట్ చేశారా..?. దేనికోసం వారు ఈ దాడులకు దిగుతున్నారు అనేది బయటకు చెప్పాలి. వెంటనే వారిని రిమాండ్‌కి పంపండి. ఇవాల మరొక నాయకుడు వేల్పుల రాముపై దాడికి దిగారు..

# అరెస్టుకు కారణం ఎక్కడ?.. తప్పంతా మాదే..

**ఏపీ హైకోర్టు**




**అమరావతి, ఆగస్ట్6(నినాదం):** వైఎస్సార్‌సీపీ నేత, మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ తరఫున దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా అరెస్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన అత్యున్నత న్యాయస్థానం.. అదే సమయంలో రిమాండ్ రిపోర్టును పరిశీలిస్తూ మెజిస్ట్రేట్ల తీరుపైనా అసహనం వ్యక్తం చేసింది. "ఈ కేసులో గ్రౌండ్ ఆఫ్ అరెస్ట్(అరెస్టుకు కారణం) ఎక్కడుంది?. గ్రౌండ్స్ ఆఫ్ అరెస్టు ఓరల్‌గా(నోటిమాటగా) చెప్తే కుదరదు. గ్రౌండ్స్ ఆఫ్ అరెస్టుకు సంబంధించి ఇన్ రిటర్న్‌గా(రాతపూర్వకంగా) సర్వ్ చేయాలి. లేకపోతే అది ఇల్లీగల్ అరెస్ట్ అవుతుంది" అని పోలీసులను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. అదే సమయంలో.. తురకా కిషోర్ పై పెట్టిన అక్రమ కేసులు లిస్టు చదివి వినిపించిన ధర్మాసనం.. 3, 4, 5 , 6 ఏళ్ల కిందటి నాటి ఘటనల్లో తాజాగా కేసులు నమోదు చేశారంటూ వ్యాఖ్యానించింది. "ఎఫ్ఐఆర్లు నమోదు చేసి వెంటనే పీటీ వారెంట్లు వేసి అరెస్టు చేశారు. మరీ అంత అర్జెంటుగా పీటీ వారెంట్‌లో వేయాల్సిన అవసరం ఏముంది?. రెంటచింతల కేసులో పోలీసులు అంత అర్జెంటుగా అరెస్టు ఎందుకు అరెస్ట్ చేశారు?. అసలు రెంటచింతల కేసులో రిమాండ్ రిపోర్టు అర్థం కావటం లేదు. తప్పు మీది కాదు... తప్పు అంతా మాదే. మేజిస్ట్రేట్లకు సరైన శిక్షణ ఇవ్వలేకపోయాం" అని అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం తదుపరి విచారణ రేపటికి(గురువారానికి) వాయిదా వేసింది. అన్ని కేసుల్లో(12) బెయిల్ రావడంతో తురకా కిషోర్ జులై 30వ తేదీన ఉదయం గుంటూరు జైలు నుంచి విడుదలయ్యారు. అయితే అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చిన పోలీసులు.. కుటుంబ సభ్యులను నెట్టిపడేసి మరీ బలవంతంగా ఆయన్ని లాక్కెల్లారు. ఏడు నెలల తర్వాత కోర్టులు ఊరట ఇవ్వడంతోనే ఆయన విడుదల అయ్యారని, అయినప్పటికీ పోలీసులు అక్రమ నిర్బంధానికి పాల్పడ్డారంటూ కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు.

# ‘బీసీ రిజర్వేషన్ల చట్టం’ అమలుకై ఢిల్లీలో కాంగ్రెస్ అఖిలపక్ష ఉద్యమం

సామాజిక న్యాయం అనేది మాటలకోసం కాదు, అది చర్యలతోనే పరిపూర్ణమవుతుంది. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తరచూ వెనుకబడిన వర్గాల ప్రస్తావన వినిపించినా, వారు ఎదుర్కొంటున్న అసమానతలు పరిష్కార దశలోకి రావడం అరుదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేత చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసే దిశగా ముందడుగు వేయడం గొప్ప నిర్ణయం. ఇది కేవలం బీసీల హక్కుల గురించియే కాదు, ఇది సమస్త బీసీల గౌరవం, సమాజం పట్ల విధేయత గురించి తెలియజేస్తున్నది. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు ఉద్యమం కేంద్రంపై చేస్తున్నది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అగ్రస్థానాల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్న నిబద్ధతకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉదాహరణ ఇది. ఒక సంకల్పం ఒక కార్యాచరణ – ఒక ఉద్యమం... ఇవన్నీ ఈ దిశగా మిళితమయ్యాయి. బీసీ లకు స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి మా నాయకుడు రాహుల్ గాంధీ సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చిత్తశుద్ధి తో పని చేస్తున్నాం. కామారెడ్డి డిక్లరేషన్ మొదలు, కుల గణన సర్వే, కేబినెట్ ఆమోదం, 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన చట్టం.. రాష్ట్ర గవర్నర్ నుండి రాష్ట్రపతికి బిల్లు పంపే వరకూ ఎక్కడా న్యాయపరమైన చిక్కులు లేకుం డా అటు కాంగ్రెస్ పార్టీగా, ఇటు బాధ్యత గల ప్రభుత్వంగా మేము సమన్వయంతో పని చేశాం.

ఢిల్లీ కేంద్రంగా ‘సామాజిక న్యాయ ఉద్యమం’..తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ , విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టం రాష్ట్రపతి వద్ద ఆమోదం కోసం పెండింగ్ లో ఉండడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , కేబినెట్ మంత్రులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు కదులుతున్నాం. మూడు రోజుల కార్యాచరణ లో భాగంగా మంగళవారం 5 వ తేదీ పార్లమెంట్ లో ‘తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు’ చేసే అం శంపై వాయిదా తీర్మానం అందించాం. 6వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారీ ధర్నా చేపడుతున్నాం. ఈ ధర్నాలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్, మంత్రులు, తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్ని పార్టీల నేతలు, దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఇండియా కూటమి పార్టీల ఎంపీలు, దేశ వ్యాప్తంగా ఇతర ముఖ్య నేతలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొంటారు. 7 వ తేదీన రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్న, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో చట్టంగా చేసిన ‘బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల పెంపు’ ను ఆమోదించాలని రాష్ట్రపతి కి వినతిపత్రాలు సమర్పిస్తాం. ఢిల్లీలో మూడు రోజుల కార్యచరణ విజయవంతం కోసం తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు వేలాది మందిగా ప్రత్యేక రైలులో ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు.

న్యాయపర చిక్కులు లేకుండా కుల గణన..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ఎక్కడ కూడా న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం’ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని జాగ్రత్తలను తీసుకున్నది. ‘కామారెడ్డి డిక్లరేషన్’ను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. కర్ణాటక, బిహార్ రాష్ట్రాల్లో చేసిన కుల గణనలను మేం కూలంకుషంగా అధ్యయనం చేయడం జరిగింది. అక్కడ వచ్చిన న్యాయపరమైన చిక్కులు తెలంగాణలో రాకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం. అందులో భాగంగా సంవత్సర కాలంలో నిర్ణయం నుండి నివేదిక వరకు పూర్తి చేశాం. 2024 ఫిబ్రవరి 4 వ తేదీన కుల గణన పై తీర్మానం చేసుకున్నాం. 2025 ఫిబ్రవరి 4వ తేదీన క్యాబినెట్ ఆమోదించి, అదే రోజున అసెంబ్లీలో తీర్మానం చేసుకున్నాం. ప్లానింగ్ కమిషన్ ద్వారా కుల సర్వే జరిగింది. కుల సర్వే ప్రశ్నావళిలో 57 ప్రశ్నలు ఉండగా అదనపు ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 77 ప్రశ్నలపై ఫీల్డ్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించాం. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించబడింది. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్ ను నియమించాం. లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులతో ఈ కుల సర్వే పారదర్శకంగా నిర్వహించాం. ఎవరైతే సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోలేదో వారికి మరోసారి అవకాశం కల్పించాం. బీహార్ లో చేసిన కుల గణన సర్వే న్యాయ పరమైన సమస్యలను ఎదుర్కోవడంతో, అలాంటి సమస్యలు తెలంగాణలో రాకుండా ఉండడానికి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నాం. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ ని ఏర్పాటు చేసుకున్నాం. ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు రాష్ట్రంలోని ఇతను బలహీన వర్గాల సంక్షేమానికి, విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది. తెలంగాణలో బీసీ వర్గం అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ, ప్రాతినిధ్యం విషయంలో తక్కువ శాతం మాత్రమే కలిగి ఉంది. ఈ సామాజిక అసమతుల్యతను గుర్తించిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, కామారెడ్డి డిక్లరేషన్ నుండి ప్రారంభించిన కుల గణన సర్వే ద్వారా నిజాయితీగా తమ బాధ్యతను నిర్వర్తించాలన్న సంకల్పంతో ముందుకు సాగింది. ఈ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల కుటుంబాల నుంచి విద్య, ఉపాధి, ఆర్థిక స్థితిగతులపై స్పష్టమైన డేటా సేకరించడంతో బీసీ వర్గాల వెనుకబాటుదనానికి నైతిక, సమాచారపరమైన బలం ఏర్పడింది. ఇది మన దేశంలో అత్యంత సాంకేతికంగా, పరిపూర్ణంగా నిర్వహించిన సర్వేల్లో ఒకటిగా నిలిచింది.

42 శాతం రిజర్వేషన్ల చట్టప్రక్రియ అభ్యుదయ పాలనకు మార్గ సూచితెలంగాణలోని కుల గణన సర్వే ఎంతో పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. కుల గణన సర్వే అనంతరం స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచుటకు 2025,ఫిబ్రవరి 27 వ తేదీన విశ్రాంతి ఐఎఎస్ అధికారి ‘భూసాని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏకసభ్య కమిషన్’ ను ఏర్పాటు చేశాం. ఆయన కుల సర్వే డేటాను అధ్యయనం చేసి విశ్లేషించి రాష్ట్రంలో సామాజిక ఆర్థిక మరియు విద్యా సంబంధమైన విషయాలలో వెనుకబడిన తరగతుల వెనుకబాటుతనం ఇంకా కొనసాగుతుందని తెలుపుతూ 2025 మార్చి లో తన నివేదికను సమర్పించారు. విద్య, ఉపాధి మరియు రాజకీయ ప్రాతినిధ్యంలో ప్రత్యేకించి స్థానిక సంస్థల్లో బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ కోటా ను భూసాని వెంకటేశ్వరరావు కమిషన్ సిఫారసు చేసింది. ఏక సభ్య కమిషన్ ఒకటి విద్య మరియు ఉద్యోగాలు, మరొకటి స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్ కోటాను పెంచుటకు రెండు చట్టాలను సిఫార్సు చేసింది. ఏక సభ్య కమిషన్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించిన తరువాత వెనుకబడిన తరగతుల ప్రజలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా సరైన ప్రాతినిధ్యం లేకపోవుట గమనించి స్థానిక సంస్థల్లో వారికి ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్స్ స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. తదనుగుణంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి గాను స్థానిక సంస్థలు, విద్యా, ఉపాధి కల్పనా రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025 మార్చి 6వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పెంచుటకు ఆమోదం తెలిపింది. అనంతరం మార్చి 17న బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో రెండు వేరు వేరు బిల్లులు ప్రవేశపెట్టడం జరిగింది.

రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు..అనంతరం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు గవర్నర్ కు పంపి, వారి న్యాయ సమీక్ష అనంతరం గౌరవ రాష్ట్రపతి కి పంపడం జరిగింది. గౌరవ రాష్ట్రపతి దాని ఆమోదం కోసం అప్పటి నుండి పెండింగ్ లో పెట్టడం, మరోవైపు సెప్టెంబర్ 30 నాటికి గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, ఫలితాలను ప్రకటించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించినందున మరోసారి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ గవర్నర్ గారికి ఆర్డినెన్స్ పంపించడం జరిగింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లును ఆమోదించాలని మా నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలను కలుపుకుంటూ ఉద్యమ కార్యచరణను తీసుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ గా ఏర్పడి సబ్బండ వర్గాలు ఒక్కతాటిపై వచ్చి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నామో ఇప్పుడు కూడా బీసీ లకు సామాజిక న్యాయం, రిజర్వేషన్ల పెంపు సాధించుకోవాలంటే.. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా మనందరం కలిసి ఢిల్లీ లో పోరాడాలని నిర్ణయించడం జరిగింది.

‘ఈడబ్ల్యూఎస్’ అమలైనప్పుడు బీసీ రిజర్వేషన్ల సాధ్యం ఎందుకు కాదు?.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం అమలు కోసం 103 రాజ్యాంగ సవరణతో విద్యా, ఉద్యోగ రంగాల్లో మొత్తం రిజర్వేషన్లు 50% దాటినా సుప్రీంకోర్టు వాటిని సమర్థించింది. ఈ అంశం న్యాయపరంగా బీసీ రిజర్వేషన్లకు కలిసి వస్తుంది. తెలంగాణలో బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు సాధ్యం కాదు.. తప్పకుండా సాధ్యమవుతుంది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ఎంపైరికల్ డేటా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పై నిర్ణయం తీసుకోవచ్చని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఉంది. మా దగ్గర లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో పారదర్శకంగా సర్వే నిర్వహించినటువంటి డేటా ఉంది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను సాధించి తీరాలంటే తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల బిడ్డలంతా ఢిల్లీ రావాలి. మా నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీల నేతలు మనకు అండగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వద్దాం. వెనుకబడిన వర్గాలుగా మనం రిజర్వేషన్లు సాధిద్దాం. సామాజిక న్యాయాన్ని పొంది విజయం సాధిద్దాం. తెలంగాణలోని మేధావులు, వెనకబడిన వర్గాల నేతలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలకతీతంగా కదలిరండి.. ఐక్యంగా ఉద్యమిద్దాం. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ బీసీ ఎంపీలు మీ అధినాయకత్వాన్ని ఒప్పించి రాష్ట్రపతి పెండింగ్ లో ఉన్న తెలంగాణలోని 42శాతం బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు’ను ఆమోదింప జేయాలి. బీజేపీ, బిఆర్ఎస్ నేతలు రాజకీయాలకు అతీతంగా బీసీ ల రిజర్వేషన్లు పెంపు కి మాతో కలిసి ఢిల్లీ రావాలని కోరుతున్నాం.

‘ముస్లిం రిజర్వేషన్ల’ పేరుతో అడ్డుకోవాలని బీజేపీ యత్నం.. ‘తెలంగాణ లో బీసీ లకు రిజర్వేషన్ల పెంపు’ పై బీజేపీ నేతలు కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకునే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ నేతలు ముస్లింల పేరుతో బీసీ ల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. శాసన సభలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ నేతలు బిల్లు ఢిల్లీకి వెళ్లగానే ఎందుకు మాట మార్చారో సమాధానం చెప్పాలి. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, టీడీపీ తో పొత్తులో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లలో ముస్లింల లో వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లపై వ్యతిరేకించడం లేదు. తెలంగాణలో రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకించడం బీసీ సమాజాన్ని అణగదొక్కడమే అవుతుంది. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంటే.. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. తెలంగాణ నుండి బిజెపికి 8 మంది ఎంపీలు, 2 కేంద్ర మంత్రులుగా ఉన్నా కేంద్రంపై ఒత్తిడి చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పైగా రాష్ట్ర బిజెపి నేతలు బీసీ బిల్లుకు చట్టబద్ధత సాధ్యం కాదంటూ బీసీలపట్ల వారికున్న వ్యతిరేకతను మరోసారి నిరూపించుకున్నారు. బీజేపీ లో కేంద్రమంత్రి బండి సంజయ్, ఐదుగురు బీసీ ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్, ఆర్ కృష్ణయ్య తదితరులు బీసీ లకు అన్యాయం జరగకుండా ఇకనైనా ముందుకు రావాలి. మీ పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు బీసీలకు బద్ధ వ్యతిరేకి. బీజేపీ ముందు నుండి బీసీ ల పట్ల వివక్ష చూపుతూనే ఉన్నది. తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ‘బీసీ’యే అని చెప్పిన బీజేపీ.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బీసీ నాయకుడు బండి సంజయ్ ను తొలగించి కిషన్ రెడ్డి ని అధ్యక్షుడిని చేసింది. బీజేఎల్పి నాయకుడిగా ఒక్క బీసీ నేత కూడా పనికి రాలేదా. ఎందరో సీనియర్ బీసీ నేతలు ఉన్నప్పటికీ బీసీ వ్యతిరేకి అయిన రామ చంద్ర రావుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని చేశారు. ఇకనైనా బీజేపీలో ఉన్న బీసీ నేతలు బీసీల పట్ల ఆ పార్టీ ద్వంద్వ వైఖరిని గమనించాలి.



పొన్నం ప్రభాకర్ గౌడ్,
రాష్ట్ర మంత్రివర్యులు,
బీసీ సంక్షేమ శాఖ.

కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు దేశానికే దిక్సూచి.. మా నాయకుడు రాహుల్ గాంధీ ‘భారత్ జోడోయాత్ర’ లో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసే సందర్భంలో.. ‘జిత్నే అబాధి.. ఉత్నే ఇసేదారీ’ అని చెప్పి, సామాజిక న్యాయం జరగాలంటే కుల గణన తోనే సాధ్యమని, కేంద్రంలో అధికారంలోకి వస్తే ‘కుల గణన’ చేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తెలంగాణలో అధికారంలోకి రాగానే ‘కామారెడ్డి డిక్లరేషన్’ను అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ‘కుల గణన’ చేసి దేశానికే దిక్సూచిగా మారింది. తెలంగాణలో చేసిన తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో జన గణన లో కుల గణన కూడా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణ లో కుల గణన బీసీ లకు రిజర్వేషన్లు పెంపు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేశారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా పారదర్శకంగా సర్వేను చేసి, ఏకసభ్య కమిషన్ ను నియమించి ‘కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్’ అని నిరూపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల వ్యతిరేక పార్టీగా మారింది. అన్యాయం చేసినవారే ప్రశ్నించినట్టు ఇప్పుడు బీసీ లపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తున్నది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గతంలో ధర్నా జరిగినప్పుడు 15 పార్టీలు మద్దతు తెలిపాయి. కానీ బిఆర్ఎస్, బీజేపీ లు మాత్రం మద్దతు తెలుపలేదు. బీసీ బిల్లుకు మద్దతు తెలపకుండా అక్కడ బీజేపీ , ఇక్కడ బీఆర్ఎస్ పార్టీలు నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉంది.కాంగ్రెస్ హస్తం.. బీసీలకు నేస్తం!తెలంగాణ రాష్ట్రంలో “కాంగ్రెస్ ప్రజా పాలన” పేద బడుగు బలహీనవర్గాల సమున్నతి దిశగా కొనసాగుతున్నది. ఇప్పుడు తెలంగాణ సామాజిక న్యాయ శిఖరాన్ని అధిరోహించేందుకు, ఢిల్లీ తలుపులు తట్టుతోంది. ఇది కేవలం ఓ చట్ట ప్రయాణం కాదు.. ఇది ఓ సామాజిక పరివర్తన. ఇది మన సమాజం మొత్తం సమానత్వపు దిశగా అడుగువేసేందుకు జరుగుతున్న ప్రామాణిక యత్నం. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ ఉద్యమానికి పార్టీ గీతలు అడ్డుకావు. ఒక్కసారి బీసీలకు న్యాయం జరిగితే, అది సమాజానికి న్యాయం జరగడం అవుతుంది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం, దేశానికి మార్గదర్శకం. తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలన్న సంకల్పం ఇక రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ చరిత్రలో స్థానం సంపాదించబోతుంది. ఒక చట్ట ప్రక్రియలో నిబద్ధత ఉండాలంటే, అది నాయకత్వానికి, ప్రజల నమ్మకానికి, పరిపాలనా పారదర్శకతకు అద్దం పడాలి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవన్నీ సమన్వయం చేస్తూ, బీసీల హక్కుల కోసం కేంద్రంపై పోరాడుతున్నది. ఇది కేవలం బీసీల విజయంకాదు, ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి ఇచ్చే ఉద్యమం. అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ గీతలు దాటి ఈ చట్టానికి మద్దతుగా నిలబడాలని, ఒక సమానమైన సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని ఆశిస్తున్నాం.

# నిజాయితీకి నజరానా ‘నెమలి కన్నులు’

మనిషి పెరిగితే చాలదు; ఎదగాలి. పెరిగితే పెద్దయి ముసలాళ్లవుతారు.ఎదగడం గర్వకారణం. ఎదిగేవారు ఎన్నుకునే మార్గాలు విభిన్నంగా ఉంటాయి.జీవితమనే నాటకరంగంలో ఎన్నో ఎదురు రాళ్ళు తగిలితే తగిలే రాళ్లను పునాదిగా చేసుకొని, సమాజానికి దీపదారిగా భాసిస్తున్న అక్షర సూర్యుడు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు.. ఎనిమిదో తరగతిలో కలం కదిలించి, ‘జీవితవాన’ తో జీవితంలో తొలకరిజల్లు కురిపించి, ‘సాహితీ సౌగంధితో' సాహితీ సౌరభాలు వెదజల్లి ‘సృజనాత్మక రచనలు చేయడం ఎలా' అని సృజనాత్మకథకు మెరుగులు దిద్ది, ‘వీచికలు’తో సాహిత్య పవనాలు వీయించి ‘పునర్మూల్యాంకనం’తో పునర్నిర్మాణం చేసి,'బహుజన సాహిత్యదృ కృథాన్ని’ సమాజానికి బహుమానంగా బహూకరించి,‘సాహితీ మూర్తుల ప్రశస్తి’తో సాహితీ మూర్తిమత్వాన్ని ప్రదర్శించి, నిజాయితీకి నజరానాగా ‘నెమలికన్నులతో’ మూడో కన్ను తెరిచి ఆదర్శాన్ని సాహితీ లోకానికి ఐశ్వర్యంగా అందించారు.ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారి అక్షరాలు సామాన్యుల సాక్షిగా పేదల పక్షాన నిలబడి ప్రశ్నిస్తాయి, పదాల్లో కష్టాలు పరవళ్లు తొక్కు తాయి, వాక్యాలు విజ్ఞాన చైతన్య దీపికల్లా విరాజిల్లుతాయి. ప్రతి మనిషికి ఒక జీవితం ఉంటుంది.. తాను బతికిన దాన్ని బట్టి ఆ కథ ఉంటుంది.చెప్పుకోవడానికి ఒక కథలా వుండాలి. దార్ల గారి బాల్య జీవితాన్ని నలబై అధ్యాయాలుగా ఆత్మకథ రూపంలో‘నెమలికన్నులు’ గా సృజించారు.వీరి అక్షరం వినూత్న ప్రవాహంలా, కొత్త సూర్యోదయాన్ని కోరుకుంటుంది. ప్రతి అక్షరం సామాన్యుడిని తల ఎత్తుకునేలా భాసిస్తుంది. అందరిలో అభ్యుదయాన్ని ఆకాంక్షించే అక్షరం తనది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆత్మీయత, అనుబంధం వారి అక్షరానిది. బాల్యాన్ని అక్షరాలతో బొమ్మరిల్లు కట్టారు. అమ్మకోసం, నాన్న కోసం,తన వూరికోసం,ఎదిగించిన సమాజం కోసం అభ్యుదయ పంథాన్ని తన వూపిరిగా చేసుకొని ఆత్మకథ వెలువరించారు. నా గురించి ,నాలాంటి వాళ్ళ గురించే నా అక్షర ప్రయాణం అంటూ తన అక్షరాన్ని సంధించారు.చూపుల్తో, మాటల్తో నిత్యం నలిగిపోతున్న తనంలోంచి, మనిషిని చూసినా,మాటవిన్నా ఏ మాత్రం స్పందన కలగని హీనత్వంలోంచి, అవమానాల అనుభవాలలోంచి, అనేకానేక సంఘర్షణలలోంచి వచ్చిన ఆలోచనల్లోంచి ఈ ఆత్మకథ ఉద్భవించింది.

**అగ్రహారానికే అగ్ర'హారంగా' దార్ల :** అగ్రహారం లో పుట్టి ఆ వూరికే అగ్ర’హారంగా', అగ్రతాంబూలంగా నిలిచిన ప్రస్థా నం దార్ల వారిది. ఆ వూరిలో మొదట పి.హెచ్.డి చేసింది తనే; ఆ ఊరిలో మొద టి అధ్యాపకుడిగా ఉద్యోగం సాధించింది తనే; శ్రవ్య, దృశ్య మాధ్యమాలలో పలుకులు పలికింది తనే; అని అహంకారం కాకుండా ఆత్మాభిమానంతో చెప్పు కున్న అభిమాన ధనుడు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు.’కోనసీమ ప్రేమ కౌగిలిలో మా వూరు' అని కవితాత్మకంగా తన అగ్రహారం పై అనురాగపు జల్లు లు కురిపించారు. గుర్తుకొస్తున్నాయి అంటూ ‘నాపై ఎక్కడెక్కడో చిరుజల్లుల్లా కురిసిన ఆనందపు క్షణాలు తెరలు తెరలుగా కళ్ళముందు కదులుతున్నాయంటారు. ‘శిక్షలయిన గాయాలే బుసలు కొడుతున్నాయని,ఆ గాయాల్ని తగ్గించేందుకు పూసిన వెన్నపూసను రహస్యంగా పూసిన ఆ చేతుల స్పర్శలు గుర్తుకొస్తున్నాయి,అంటూ బాల్యపు నీడల్ని నెమరు వేసుకొన్నారు. కథ ఎక్కడ ఉండదు. ఎక్కడ వెతకాల్సిన అవసరం లేదు,వెతికితే ప్రతి జీవితంలోనూ కథ దొరుకుతుంది.. ప్రతి కథా ఒక జీవితమే. ఆలోచిస్తే ప్రతి జీవితం ఒక కథే. తను గౌర వించే స్థితి నుండి తనను గౌరవించే స్థాయి దాకా ఎదిగిన అగ్రహారం యువకుడే ఈ దార్ల వెంకటేశ్వరరావు. ఊహ తెలియని వయస్సులో అర్థం కాని సామాజిక వ్యవస్థలోని అవస్థలు తెలుసుకున్న ఆ పసి హృదయానికి నాన్నంటే ఎనలేని ప్రేమ వుండేది. నాన్న రోజుకో విధంగా కష్ట పడుతున్న వైనం తనని ఆశ్చర్యానికి గురి చేసింది.

“నాన్నా ....
సాయంత్రం చేపల బుట్ట పట్టుకొని నీ వెనకాలే వచ్చేవాణ్ణి
నీవు గమనించే వాడివో లేదో గాని
ఆ రంగరాజు కోడు కాల్వంతా
నీ అడుగుల్తో పరవశించేది.
ఆ కాల్వలో ప్రవహించే నీరు కూడా
నీ స్పర్శ తో పునీతమయ్యేది.
ఆ గట్టునుండే ముళ్లన్నీ నీ అడుగుల కింద
మెత్తని పువ్వుల్లా మారిపోయేవి.” అంటూ..
నీవు గమనించడం లేదు గాని నాన్నా
నేను గమనించేవాడిని
నా తెల్లని పువ్వుల బుగ్గలప్పుడప్పుడూ
సిగ్గుతో ఎర్రబడేవి”.. అంటూ కష్టాన్ని హృదయానికి హత్తుకొని, ఆ కష్టంలోని నైపుణ్యాన్ని, సౌందర్యాన్ని అన్వేషిస్తూ బ్రతకాలంటే ఇంత కష్టపడాలా; కష్టపడటమే జీవితానికి పరమార్థమా! జీవితానికి నైపుణ్యం వుంటే ఏ పనినైనా ఎంత కష్టమైనా సరే చక్కగా పూర్తి చేయవచ్చు. అని తలంచి తన అక్షర సౌంద ర్యాన్ని కవితాత్మకంగా అందిం చారు. నాన్న కల్లుగీయడానికి వెళ్ళే వైనాన్ని చూస్తే ప్రతిరోజూ ఒక యుద్ధానికి వెల్తున్నట్లుగా అభివర్ణించారు. నలుగురన్నదమ్ములు, చెల్లెలితో ఉన్న అనుబంధం ఆత్మీయంగా వ్యక్తీకరించారు. ఆ ఆరంజోతి మనింటి పిల్లే.. అలా నక్షత్రంగా మారిపోయింది.. అని అమ్మ చెప్పిన కథలో విన్న వైనాన్ని తాను ప్రశ్నలు సంధించిన విధానాన్ని హృద్యంగా ఆవిష్కరించారు.

**దార్శనికుడు దార్ల :**
హైదరాబాదుకి చదువుకోడానికి వచ్చి ఉదయం లేచి చదువుకునే తత్వం వారిది. ఆ భావనను ప్రతిరోజూ ‘బాల సూర్యుణ్ణి ముందుగా నేను ముద్దాడని రోజే లేదు’ అని ప్రయోగం చేశారు. గ్రామమంతా కులాల దొంతర లాగా వుందని వాపోయాడు. గురువులంటే ఎనలేని ప్రేమ దార్ల గారికి. వెంకటరెడ్డి మాస్టారు వాత్సల్యాన్ని గుర్తు చేసుకున్నారు.క్లాసు లీడరుగా ఉన్న వ్యక్తి సాధారణంగా జెండా పట్టుకొని ముందు నడవాలి,ఇతరత్రా పనులు కూడా చేయాలి కానీ వెంకటరెడ్డి మాస్టారు రాని రోజున ఆ పనులు చేయొద్దన్నారు.సరిగా చదవనివారు ఆరోజు ముందుకొచ్చి, తనని చూసి వాళ్ళు నవ్వుతూ, వెనక నిలబడమని అన్నట్లు చెప్పిన వైనానికి ఆ పసి హృదయం తల్లడిల్లింది. ‘మనసంతా శత్రువులెవరో పండిన పంటను కూల్చేస్తున్నంత బాధ కలిగింది. లేత ఆరిటాకు మీద వేడివేడి భోజనం పెట్టి తిన డానికి కూర్చున్నపుడు అక్కడనుండి లేపినట్లనిపించింది.ఆ మొవ్వ అరిటాకునెవరో మంటల్లో తగలబెట్టినట్లు',‘ఆ లేత ఆకులాంటి గుండెల్నెవరో చీల్చేస్తున్నట్లు’ అనిపించిందంటారు.ఈ విషాదాన్ని కళ్ళల్లో మూట గట్టి ఇంటికొచ్చాను అన్నభావన కంటతడి పెట్టించింది.కులవ్యవస్థ ప్రభావం గ్రామాల్లోనే ఇలావుంటే సమాజంలో ఎలాంటి అసమానతలున్నాయో అని ఆనాడే ఆ పసి



హృదయంలో ఉన్నఆలోచనలు సుడులు తిరిగాయి. మన కిష్టం లేనివారి స్పర్శ ఎంత అసహ్యంగా అనిపిస్తుందో..,‘నువ్వు అక్కడి నుండి వెన క్కెళ్లు’ అనే మాటలు ఎంత ఆవేదన మిగి ల్చాయో, దార్ల వారి అక్షరాలు కన్నీటి సంద్రాలని మిగిల్చాయి. నా గుండెల్లో బాకులు గుచ్చినట్లుగా ‘జెండా పండుగను' అభివర్ణించారు.

"బాల్యం కొంత మందికి పూల పరిమళం....
కానీ, నా బాల్యం అలా సాగలేదు,
ఒక్కోసారి నిప్పుల కుంపటి, ఒక్కోసారి ముళ్ళ కిరీటం..

కొన్ని తీపి జ్ఞాపకాలు ఉన్నా వాటన్నిటిని మించి బాధలు, గాధలు తన బాల్యంలో నిండి ఉన్నాయని తెలియజేశారు. వాళ్ళ నారింజ చెట్టు కూలిపడి పోయినప్పుడు, నేనే కూలబడిపోయినట్లనిపించింది. దానికి పచ్చగా ఉన్న ఆకులు వదలి పోతుంటే, నాలోని ఆశలు ఆవిరై నలిగి పోతున్నట్లనిపించింది. అని వాటితో తన అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

" నిజమే బాల్యం ఓ చలమ లాంటిదే! బాల్యం ఓ సముద్రం లాంటిదే! బాల్యం ఆకాశం లాంటిదే”... అంటూ బాల్యాన్ని పరిపరి విధాలుగా ఉల్లేఖించిన తీరు, తన కవితా శిల్పాన్ని అభివ్యక్తం చేసింది. త్రినాథరావు లెక్కల మాస్టారుతో ప్రొఫెసరవ్వాలన్నది నా లక్ష్యం అంటే వెర్రి నవ్వుతో 'పప్పు సార్' అని పిలిచినపుడు ఆ పసి హృదయం చివుక్కుమంది.

“వాళ్ళు నా ఆశల్ని మొగ్గలోనే తుంచేయాలనుకున్నారు
నీనేమో నా ఆశల్ని ఆకాశమంత ఎత్తుకెగరేశాను,
వాళ్ళు నా జీవితాన్ని పాతాళంలోకి తొక్కేయాలనుకు న్నారు
నేనేమో నేలకు కొట్టిన బంతినై మరింత పైకెళ్ళేలా ప్రయత్నించాను.
లేవకుండా ముళ్ల పొదల్లోకి విసిరేయాలనుకున్నారు
నీనేమో ఆ ముళ్ళ పొదల్నే రక్షణ కవచాలుగా చేసుకుని
పూల మొక్కనై పరిమళించాను”..

వాళ్ళ పంచాయితీ పరిధిలో సీటు నాకెందుకు దొరకలేదనే ప్రశ్న గురించి మదిలో ఆలోచన ఇంతింతగా పెరిగి సమాజాన్ని, అసమానతలను ప్రశ్నించిన వైనం పై పల్కులలో ప్రతి ధ్వనిస్తుంది. ఓ సైకిల్ కొనుక్కోవ డానికి బాల్యంలో పడిన కష్టాలు తన కోరిక నెరవేర్చకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన తీరు హృదయాన్ని ద్రవింపజేస్తుంది. బోయి భీమన్న గారు ‘పాలేరు నుంచి పద్మశ్రీ వరకు' అనే స్వీయ చరిత్ర సృజించారు. భీమన్న గారే ‘పాలేరు’ నాటకం 'కూడా రాశారు. ఆ 'పాలేరు' చదివి ఎందరో పాలేరుతనాన్ని మాని ఐ.ఏ.ఎస్ దాకా ఎదిగిన వారున్నారు. ఆచార్య దార్ల వెంక టేశ్వర రావు గారు కూడా ‘పాలేరు’ జీవితం ఎలా ఉంటుందో చాలా దగ్గర నుండి చూసి కనీసం రెండు పూటలు కూడా సరిగ్గా తినని దుర్భర పరిస్థితులను హృదయవిదారకంగా అక్షరబద్ధం చేశారు. ఆ పరిస్థితులలో నుండి ఆలోచనలు ప్రశ్నలుగా సంధించడం, వాటిని అమ్మా, నాన్నలతో నివృత్తి చేసుకుని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎవ్వరికీ రాకూడదని పది మందికి ఆదర్శంగా నిలవాలనే సంకల్పంతో ఆచార్యునిగా ఎదిగారు. నా రాతలు నీటి మీద రాతలా, నీటితోనో, కన్నీటితోనో కొట్టుకు పోకూడదు; కన్నీటిని తుడిచే రాతలు కావాలనుకునేవాణ్ణి .!అని తన దృక్పథం చిన్నప్పటి నుండే ఆదర్శాల వైపు నడిచింది.స్కూల్లో చదివేటప్పుడు తన చదువును మధ్యలోనే ఆపేస్తున్నానని కొందరు సంతోష పడితే వారి ఈర్ష్యా స్వభావానికి దార్ల గారిలో చైతన్య స్వరూపం గంగా జలంలా ఉబికివచ్చింది.

వాళ్ళు..
నన్ను నీటిలోకి తోసేశాము అనుకున్నారు
నాకు ముత్యాలు దొరుకుతాయని వాళ్లకు తెలియదు.
నన్ను ఆకాశంలోకి విసిరేద్దామనుకున్నారు
ఆ శూన్యం నుండే నేనందరి దాహాన్ని తీర్చే
నీటి చుక్కనై కురుస్తానని వాళ్ళకు తెలియదు..

బంతిని నేలకు కొడితే కసిగానే పైకి గాల్లోకి లేస్తుంది; కాని పడిన చోటు నుండే లేవాలనుకునే తత్వం;ఆ పరిస్థితులు చోటు చేసుకున్న వైనం; దాని వెనుక మూలాలు; భవిష్యత్తును గురించి చిన్నప్పటి నుంచే అవగాహన పెంచుకున్న దార్శనికుడు దార్ల. గతం ఎప్పుడు ఆనందమే అంటారు. కష్టాలు కప్పేసిన ఆనందం, సీతాకోక చిలుకలా ఎగిరొస్తూ రంగు రంగుల బాల్యాన్ని కళ్ళముందు నిలుపుతుంది. గతం ఎన్నో అనుభవాలనిచ్చింది. గతాన్ని వర్తమానానికి అన్వయిస్తూ భవిష్యత్తు ఫలాలు సఫలాలుగా ఉండాలన్న సంకల్పం దార్ల గారిలో కనిపిస్తుంది.మనం తలచుకునేదొకటి,జరిగేదొకటి. జీవితం సుఖ దుఃఖాల దోబూచులాట అని అన్నీ ఎదుర్కోవాల్సిందే అంటారు.నడుస్తుంటే కాళ్ళకు తగిలే గాయాలు కాదు ఆత్మీయమైన తీగలు చుట్టుకుంటాయని, జీవన భాష్యం చెప్పే వ్యక్తిత్వ వికాస నిపుణుడు దార్ల వారిలో కనిపిస్తాడు.బాల్యాన్ని సముద్రం, చలమ, ఆకాశంతో పోలుస్తారు. జీవితాన్ని యుద్ధ క్షేత్రం అంటారు. ఏదైనా తేలే వరకు క్షేత్రాన్ని విడువలేము అని ఎన్ని ఆటంకాలైనా ఎదుర్కోవాలనే అభ్యుదయ పంథా దార్ల వారిది.

**ఆత్మకథా స్ఫూర్తి: దార్ల వారి దీప్తి...**ఆత్మకథలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. ఎందరికో జీవిత గమనానికి దిక్సూచిగా దోహదపడతాయి.ఎవరి జీవితానుభవాలను వాళ్ళు కథనాత్మక శైలిలో రాయగలిగితే అవి ఆత్మకథలుగా పరిణమిస్తాయి. ఆత్మకథకి జీవితానుభవాలను విశ్లేషించే విధానంలో ఒక క్రమ పరిణామం ఉంటుంది. సమాజ పరిస్థితులు, తనకు ఎదురైన అనుభవాలు ఆధారంగా తలెత్తిన మానసిక సంఘర్షణలు, తదనుగుణంగా వ్యుత్పన్నమైన ఆలోచనలు, అనేక పార్శ్వాలను చూపించదగిన ప్రక్రియ ఆత్మ కథ. అప్పుడే ఆత్మకథకు సార్థకత ఏర్పడుతుంది. బాల్యంలో అన్ని పార్శ్వాలను క్రమ పరిణామంలో వాస్తవిక కోణంలో ఆత్మకథను రాసి ఎందరికో మార్గదర్శకుడిగా నిలిచారు దార్ల. దశాబ్దం నాడు బాహుబలి సినిమాను రాజమౌళి పరిచయం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి సృజనను ప్రపంచం మెచ్చింది. బాహుబలి 2 ని కూడా తీసుకొచ్చి ట్రెండ్ సృష్టించి అందర్నీ మెప్పించారు, రాజమౌళి. ఆత్మకథలు కూడా బాల్యాన్ని మొదటి భాగంగా అందించి త్వరలో రెండో భాగం కూడా ఉండబోతుందని సరికొత్త ట్రెండ్కి శ్రీకారం చుట్టారు దార్ల. దారి చూపించేవాడు, దారివేసేవాడు కాబట్టి, దార్ల ఎప్పటికీ నిత్య దార్శనికుడిగా, ట్రెండ్ సెట్టర్గా చరిత్రలో చిర స్మరణీయుడిగా నిలుస్తారు.



డా. పి.విజయకుమార్
అసోసియేట్ ప్రొఫెసర్... తెలుగు శాఖ
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం




## అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

### ఫెర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి

**హైదరాబాద్, (నినాదం):** అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయట పెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు. కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు– పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు– పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు– పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం.ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ ఆక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు– తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి.. మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు– పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటు–న్నట్లు– గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు– పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

# గౌడుల ఆత్మగీతం 'ముస్తాదు'



గౌడు చెమటకు
తల్లి తాటిచెట్టు ఎద ఉప్పొంగింది
గెలకంటి నుండి
బొట్లు బొట్లుగా ఆనంద భాష్పాలు

జీవితాన్ని కవిత్వం చేయడంలో ఇంత అద్భుతమైన అభివ్యక్తిని చూసి నాకు గంతులేసినంత పని అయింది. తాటి చెట్టుని తల్లిగా భావించటం ఒక పవిత్రమైన భావన. కల్లు గీయడానికి తాడిచెట్టు ఎక్కేముందు, ఆ చెట్టుకి మొక్కుతారు. అంతే దాన్నొక దేవతగా, దైవంగా భావిస్తారు.దళిత, బహుజన వర్గాలు అన్నీ ప్రకృతితో తన్మయులవుతుంటారు.కల్లు గీయడం అనేదితాటి చెట్టుకి ఉన్న లేత గెలలను మూడు పూటలా కత్తితో సన్నిని పొరలు కోయటం వల్ల దాని నుండి బొట్లు బొట్లుగా కల్లు కారుతుంది.అది ఒక కుండలో పడేటట్లుగా ఎంతో నైపుణ్యంతో కడతారు.ఒక చెట్టుకి ఉన్న గెలలను బట్టి రెండు మూడు కుండలు కూడా కట్టే అవకాశం ఉంటుంది. ఒక్కో కుండకీ తాడుకట్టి, ఆ తాడుని జాగ్రత్తగా ఆ గెలకు పైనున్న కమ్మలకు లేదా ఆ గెల మూలకి కడతారు. దాన్ని జాగ్రత్తగా తీసి దానిలో ఉన్న కల్లుని తన ముస్తాదుకు కట్టుకున్న కుండడలోకి వేసుకుంటారు. మళ్లీ ఆ గెలకు ఆ కుండను కట్టే ముందు కుండను జాగ్రత్తగా తాటాకుతో శుభ్రం చేస్తారు. చేయి తగలకుండా ఆ ఆకుతోనే కుండను శుభ్రం చేస్తారు. చేయి తగిలితే కల్లు పుల్లగా అయిపోతుంది. అందుకని జాగ్రత్తగా శుభ్రం చేయాలి. ఎప్పుడూ కూడా ఆ గెలను పట్టుకొని జాగ్రత్తగా చిన్నచిన్న పొరలు కోయాలి. అలా కోసిన వెంటనే ఆ గెల నుండి టప్ టప్ మని బొట్టు బొట్లుగా కల్లు కారడం మొదలవుతుంది. అలా ఆ చెట్టుకి కట్టిన కుండలన్నీ శుభ్రం చేసి, ఆ గెలలన్నీ సన్నగా కోయాలి. మరలా బయట నుండి పురుగులు వంటి వేమీ ఆ కుండలో పడకుండగా, పక్షులు మూతిపెట్టకుండా మూత జాగ్రత్తగా కట్టాలి.ఒక్కోసారి తాను తీసుకెళ్ళిన ఒక్క కుండ సరిపోదు. మళ్లీ కిందికి దిగి వెళ్లి మరో కుండలో పెకెళ్ళి కల్లుని తీసుకురావాల్సి ఉంటుంది. అలా ఒక తాటి చెట్టు అంత కల్లు ఇవ్వడమంటే ఆ తాటి చెట్టు నిజంగా తల్లి లాంటిది కాక, మరేమవుతుంది. అందుకే ఆ పోలిక. ఎంత ఔచిత్య భరితంగా ఉంది. డాక్టర్ తండు కృష్ణ చైతన్యగారు ఈ కవితా సంపుటికి ఒక సైద్ధాంతిక నేపథ్యాన్ని చెప్పి, ఆ భావజాలానికి 'ముస్తాదు' కవితా సంపుటి ఎలా తోడ్పడుతుందో చక్కగా అన్వయించారు. భాష: శీలం భద్రయ్య గారు తన కవిత్వంలోగానీ, అంతముందు తాను వేసిన 'లొట్టపీసు పూలు' కథల్లో గానీ, తెలంగాణ జీవద్వంతమైనభాషను ఉపయోగించారు, ఇది వారి రచనలకు సహజత్వాన్ని అందిస్తుంది.

యాదించుకో ...!మందుకల్లు కాదుఎతశితకు "మందు" ..... "కల్లు" ఇందులో 'ఎతశిత' .. మనసులోని బాధ అనే అర్థాన్నిస్తుంది. 'యాదించుకో' గుర్తుపెట్టుకో, జ్ఞాపకం ఉంచుకో అనే అర్థంలో నిత్యం ఆ పదాన్ని వాడతారు.

ముస్తాదును నడుముకు కట్టిన వస్తాదు
చెమటోడ్చిఊరి దూపను తీరుస్తాడు

ఉదా: ముస్తాదు : ముస్తాదు అంటే గీతకార్మికులు నడుముకు కట్టుకొనేది. అది గౌడుకు పట్టుత్వం, గౌడు వృత్తి పరికరాలైన కత్తులు, చిడతబద్దలను పెట్టుకునేది. చెట్టుపై కల్లు లొట్టి కూడా వెనక తగిలించుకునేది.ఇది వృత్తి పదానికి ఉన్న వివరణ. అంటే గౌడు పరికరాలైన మోకు, గుజి అన్నీ కలిపి చెప్పే పద బంధం. కులంలో ఎన్ని ముస్తాదులున్నాయి అంటే? ఎంత మంది ఉన్నారనే అర్థం.దీన్ని కోస్తా ప్రాంతంలో బల్లకట్టడం అంటారు. 'గుజిది ఉడుంపట్టుయమపాశానికివొళ్లు వణికింది 'కల్లు గీసేవారు మూడు పూటలూ తాటి చెట్టు ఎక్కడం, దిగడానికి కాళ్ళకి వేసుకునే ఒక ముఖ్యమైన పరికరం గుజి.దీన్ని కోస్తా ప్రాంతంలో అయితే 'గుది' అంటారు. నిఘంటువుల్లో –తాటిచెట్టు మొదలైన వాటినికి ఎక్కుటకు కాళ్ళకు తగిలించుకొను బంధము.' అని ఉంది. ఆ గుదిని తాటి నారతోటే తయారుచేస్తారు. దీన్ని తెలంగాణలో 'గుజి' అని వ్యవహరిస్తారు.రెండు కాళ్ళను బలంగా తాటి చెట్టుకు అదిమి పెట్టుకొని పైకి ఎక్కడానికి కిందికి దిగడానికి కల్లు తీసేటప్పుడు ఆ తాటి చెట్టు గెలలనను సన్నగా కత్తితో కోయడానికి కాళ్ళకున్న ఏకైక ఆధారం కూడా ఆ గుదే.అది గనక తెగినా, కాళ్ళల్లో ఒక కాలు బయటకు జారినా, మనిషి కింద పడిపోతాడు. దాంతో తన ముస్తాదు ఒరలో ఉన్న మరొక కత్తి లేదా తన చేతిలో కత్తి తనకే గుచ్చుకోవచ్చు. మనిషి పడ్డాడంటే ఆ చెట్టునే మనిషి దక్కుతాడో లేదో చెప్ప లేం. ఒకవేళ బ్రతికినా మళ్ళీ ఆరోగ్యంగా ఉండలేడు. కాళ్లో, చేయిలో, నడుమో విరిగిపోతుంది. ఒక్కోసారి అక్కడికక్కడే చనిపోయినవాళ్ళెంత మందో. ఎందుకంటే, వాళ్లు పడినప్పుడు వెంటనే చూసేవాళ్ళు ఎవరైనా ఉంటే ప్రాణం కాపాడొచ్చు. కానీ,తాను ఒక్కడే ఆ తాటి వనందగ్గరకు వెళ్ళి కల్లు గీస్తాడు. ప్రతీరోజు చేసే పని అది. అందువల్ల అతని కూడా రోజూ ఎవరూ ఉండరు. అందుకని అలాంటప్పుడు అది దిక్కులేని చావు అవుతుంది. మామూలుగా చెట్టు ఎక్కడమే కష్టం.

ఆ చెట్టు ఎక్కిన తర్వాత అక్కడ భూమి మీద నిలబడినట్లుగా చాలా సేపు నిలబడాలి.ఆ చెట్టు చుట్టూ తిరుగుతూ ఆ గెలలకు గెలలను జాగ్రత్తగా చిన్న చిన్న పొరలుగా కోయాలి.దీంతో పాటు ఆ గుది ఎంత గొప్పగా ఉపయోగపడుతుందంటే, రోజుకు మూడుసార్లు ఎక్కి దిగేసరికీ పైనుండి కొద్దిగా కారిన టువంటి కల్లు చెట్టు మీద పడడం వల్లా చెట్టు నున్నగా మారిపోతుంది. అటువంటి అప్పుడు కాలు ఆ చెట్టు మీద జారిపోతుంది. కాలుని జారనివ్వకుండగా పట్టుకునేది గుదే. కాలుకీ, మనిషికీ మంచి పట్టునిస్తుంది. సామాజిక స్పృహ: శీలం భద్రయ్యగారి కవితలు అణచివేత, తిరుగుబాటు, సామాజిక అసమానతలను ప్రతిబింబిస్తాయి. ఇది మినీ కవిత్వమే కావచ్చు. ఒక్కొక్క కవిత ఖండిక మూడు లేదా నాలుగు పాదాల్లో కొనసాగింది.కానీ, ప్రతి ఖండికలోను ఒక జీవితం ఉంది.కొన్ని సార్లు మూడు వాక్యాలే రాసినా, భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాల్లో కనిపించే జీవితం మూడు వాక్యాలుగా వర్ణించాడేమో అనిపిస్తుంది. ఇదొక చమత్కారం మాత్రమే.సంప్రదాయ లేదా శిష్ట సాహిత్యంలో ఉపయోగించే పదాలు నిఘంటువుల్లో కనిపిస్తాయి. కొన్ని కింది వర్గాలు, వర్ణాల వారు ప్రయోగించేవైనా కోస్తాప్రాంతాల్లోని పదాలు కొంతవరకు నిఘంటువుల్లోకి ఎక్కాయి. అయినా నేటికీ, దళిత బహుజన కులాల వృత్తి పదాలు ఇంకా నిఘంటువులకు ఎక్కలేదు. కానీ, తెలంగాణలోని తెలుగు పద సంపద ఇంకా నిఘంటువుల్లోకి ఎక్కాల్సింది, పాఠ్యాంశాల్లో చేరాల్సింది ఎంతోఉంది. రవ్వాశ్రీహరి, నలిమెల భాస్కర్ మొదలైన వాళ్ళు ఆ దిశగా కొంతపని చేశారు. మిగతా వాళ్ళు కూడా దాన్ని అందుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది.సృజనాత్మక రచయితలు తమ కవితలు, కథలు, నవలలు, నాటకాలు, సినిమాలలో నిత్యం ఇలాంటి పదజాలాన్ని ప్రయోగించి తమ రచనలు చేయాలి. పాఠ్యాంశాల్ని నిర్ణయించేవారు ప్రతి పాంతం యొక్క ప్రాంతీయ అస్తిత్వంలో ఒకటైన భాషను మరొక తరానికి పరిచయం చేయడానికి, తెలుగు వారి సాంస్కృతిక సంపదను పరిరక్షించడానికి, విస్మరణకు గురికాకుండాను పాఠ్యాంశాల్లో చేర్చాలి. దురదృష్టం ఏమిటంటే, ఇటువంటి వాటికి పాఠ్యాంశాల్లో తగినంత భాగం దక్కట్లేదు అందువల్ల నిత్యజీవితంలో దళిత బహుజనులు వ్యవహరించుకునే పదాలకు ప్రధాన జీవన స్రవంతికి ఎంతో దూరం కనిపిస్తుంది.శీలం భద్రయ్య ఈ కవిత్వం నిండా భాషను, భావాన్ని అక్షరీకరిస్తూ కవి గీతకార్మికునిలో ఆత్మగౌరవ చైతన్యాన్ని నింపాడు. గీత కార్మికుని జీవితంలోని అనేక పార్శ్వాలను వర్ణించాడు. తాటి చెట్టుని భూలోక కల్పవృక్షం అంటారు. దాన్ని ఎందుకంటారో తెలియాలంటే ఈ కవిత్వం చదవాలి. తాటి ఆకు, తాటి చెట్టు, దాని కమ్మలు, దాని ఆకులు, దాని పళ్ళు, ఆ పళ్ళు తిన్న తర్వాత ఆ టెంకలను నేలలో పాతితే తేగలు (గేగులు) రావడం... ఆ తాడిచెట్లు ఇళ్ళలో దూలాలుగా, నిట్రాళ్ళుగా, కొన్నిచోట్ల వంతెనలుగా ఉపయోగించుకుంటారు. ఇంకొంత మంది బలమైన తాటి దూలాలతో మంచాలు కూడా చేయించుకుంటారు... ఇలా తాటిచెట్టు నుండి వచ్చే ప్రతీ వస్తువు ఉపయోగపడేదే. దీన్నంతా కవిత్వం చేసి మనం ముందు ఉంచాడు కవి. కవితాత్మక శైలి: శీలం భద్రయ్యగారి కవితల్లో కవితాత్మకత, గ్రామీణ చిత్రణ, ఎంతో భావోద్వేగంతో కూడిన లోతు ఉంటుంది. పురాణ ప్రతీకలను ఆధునిక జీవితంతో అద్భుతంగా ప్రయాణించాడు.

యాదవులకున్నట్టు... తాటి గెలలకో గీతకారుడున్నాడు భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్ముడికి ఎంత గౌరవం విలువ ఉన్నాయో, అంత వ్యూహం. ఆ తెలివితేటలుఅందరినీ నడిపించగలిగిన శక్తి సామర్థ్యాలు గీతకార్మికులకు కూడా ఉంటాయనేది కవి ధ్వని. ఇలా ఒక్కొక్కటీ చెప్పుకుంటూ పోతో ఎంత తాత్విక లోతులు ఉన్నాయో తెలుస్తుంది. పరవశింపజేసే ప్రకృతిగంగనునేలమీదకు దింపేఅపర భగీరథుడుసాధారణంగా ఆకాశం నుండి కురిసే వర్షాన్ని గంగ అంటారు. అది నిష్కల్మ షంగా ఉంటుంది. కనుక అదిఎంతో పవిత్రమైందిగా భావిస్తారు.

ఆకాశమంత ఎత్తులో ఉన్న తాటి చెట్టు మీద నుండి కల్లు తీసుకొచ్చే గీతకార్మికుడ్ని కవి అపరభగీరథుడుగా అభివర్ణించడంలో దీన్ని ఒక పవిత్రమైన వృత్తిగా కూడా సూచిస్తున్నాడు. ఆ కష్ట నష్టాల్ని స్ఫురింపజేస్తున్నాడు. వృత్తిలోని గౌరవాన్ని ఎంతో ఉదాత్తంగా వర్ణించాడు కవి. మామూలుగా చెట్టు ఎక్కినవారు దిగడమే కష్టం. అలాంటప్పుడు నడుముకి వేలాడుతున్న నిండు కుండతో చెట్టు ఒక్కొక్క అడుగు కిందికి వేస్తూ, తన నడుముకీ, తాడికీ చుట్టూ కట్టుకున్న మోకుని జాగ్రత్తగా ఒకచేత్తో జరుపుతూ, మరొక చేత్తో చెట్టుని పట్టుకుంటూ దిగాలి. మళ్ళీ దిగేటప్పుడు గానీ, ఎక్కేటప్పుడు గానీ, కాలుకున్న గుది (గుజి)ని సడలనివ్వకుండా చెట్టుకి గట్టిగా అదిమిపెట్టాలి. రెండు చేతుల్నీ చెట్టుకి బలంగా వ్యతిరేక దిశగా నొక్కుతూ ఉండాలి. ఇదంతా చూసినంత సులువు కాదు. ఒక వ్యక్తిగా ఎక్కడ సులువే. కానీ, ఒక్క చుక్కకూడా కిందికి పడకుండా చూసుకోవాలి. మరొకవైపు, లొట్టు (కల్లు ఉన్న కుండ) గట్టిగా ఊడితే చెట్టుకి తగిలి పగిలిపోకుండా జాగ్రత్తపడాలి. ఇంకొకవైపు తనని తాను కాపాడుకుంటూ ఉండాలి. కవితాంశం ఈ కష్టజీవుల మనసులోని సంఘర్షణను, అణచివేత వల్ల కలిగే మానసిక గాయాన్ని స్పష్టంగా వెల్లడిస్తుంది. అయినప్పటికీ, ఈ బాధలోనూ తిరుగుబాటు స్ఫూర్తి దాగి ఉంది, ఇది ఆ కులవృత్తి ఆత్మగౌరవ చైతన్యాన్ని కూడా తెలియజేస్తుంది.

మొదటగా పలకరించి
చివరగా వీడ్కోలు తీసుకునే
అతని ఆప్తనేస్తాలు
సూర్య చంద్రులు....

కల్లు గీసేవారు పొద్దున్నే లేచి చెట్ల దగ్గరకు వెళ్లాలి. కొద్ది ఆలస్యంగా అంటే ఎండ వచ్చిన తర్వాత గెల కోత కోస్తే ఆ కల్లు పుల్లగా మారిపోతుంది. అందుకే పొద్దున్నే సూర్యోదయం పలకరిస్తుందట. మధ్యాహ్నం కూడా చెట్టు ఎక్కి గెల సన్నని పొరను కోయాలి. నిజానికి అలా తాటిగెలలను రోజూ చిన్నచిన్నపొరకోసి బొట్టుబొట్టుగా కల్లుకారడానికి పదును పెట్టడాన్నే కల్లు గీయడం అంటారు. మరలా సాయంత్రం గెల పొరను మళ్ళీ తాజాదనం చేసి కల్లు తీయాలి. అప్పుడు అతనికి వీడ్కోలు చెప్పేది కూడా సూర్యుడే!

కల్లు మా కులదేవత
మండువా మా భరతమాత
తాటిచెట్టు మా జాతి పతాక
సర్వాయి మా జాతిపిత

వంటి కవితా ఖండికలు నినాదాలుగా బహుజనుల గుండెల్లో నిలిచిపోతాయి. ఈ కవితా సంపుటిలో 'నేటి గీతం పాడుతాను' అనే ఒక వచన కవితా ఖండిక ఉంది. దీనిలో అన్ని సబ్బండ కులాల వారి వృత్తి నైపుణ్యాన్ని, ఒకరికొకరు సహాయపడే విధానాన్ని ఎంతో తాత్వికంగా వర్ణించాడు కవి. కవికున్న సామాజిక స్పృహ, సామాజిక అవగాహన, వృత్తుల్లో చూడాల్సిన ఉదాత్తత, ఒక వృత్తితో మరొక వృత్తి పెనవేసుకున్న గ్రామీణ జీవన చిత్రంలో కనిపించే సౌందర్యం అద్భుతంగా అక్షర చిత్రాలుగా వర్ణించాడు.

''ఎద్దుతోలును వలిచి
తంగేడు చెక్కతో నద్దిచేసి
ఆరబెట్టి సానబెట్టి
మురిపెంగా ముస్తాదు కుట్టి
గౌడన్న చేతికిచ్చిన నీ చేతివలువను
గుర్తుచేసి కడతాతి కట్టుబాటు
ఎక్కడిదని పాటగా చేసి పాడుతాను
మట్టి ముద్దను పసిబిడ్డగా చేతుల్లోకీసుకుని
ఒడుపుగా వృద్ధిచేసి లొట్టిలో
బిడ్డను లొట్టిగా మార్చి
గౌడజాతికిచ్చిన కన్నతండ్రి ప్రేమను
పాటగా చేసి పాడుతాను''

ఇలా కొనసాగే ఈ వచన కవితకు 'నేటి గీతం పాడతాను'' అని పేరు పెట్టడం వెనుక, ఇప్పుడు ఎటువంటి సాహిత్యం రావాలో సూచిస్తున్నాడు కవి. ఇప్పుడు సబ్బండవర్ణాలు ఒకరికొకరు ఎలా కలిసిమెలిసి ఉండాలో ధ్వనిస్తున్నాడు కవి. ఈ కవిత్వం చదువుతున్నంతసేపూచెట్టుమీద ఉన్న మా తాత కనిపించాడుఈ కవిత్వం చదువుతున్నంత సేపూనవ్వుతూ తాటి చెట్టు ఎక్కిసాయంత్రానికి అందరితో సరదాగా గడిపేమా నాన్నే కనిపించాడు. ఈ కవిత్వం చదువుతున్నంత సేపూగ్లాసుల్లో కల్లు పోసి ఇచ్చే మా అమ్మేఅటు ఇటు తిరుగుతున్న సందడేదో వినిపించింది.ఈ కవిత్వం చదువుతున్నంతసేపూతియ్యని సువాసన ఏదో అక్షరాలతో నా చుట్టూ అలముకున్నట్లే అనిపించింది.

''ప్రముఖ కవి జూలూరు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో మొట్టమొదట బీసీ అస్తిత్వ స్పృహతో "వెంటాడే కలాలు వెనకబడ్డ కులాలు" అను పేరుతో కవితా సంకలనం 2002 సంవత్సరంలో వెలువడింది. ఇందులో బీసీ కులాలకు చెందిన కవులు తమ కులాల ఆస్తిత్వాన్ని ప్రకటిస్తూ రాసిన కవితలు ఉన్నాయి. అదేవిధంగా గౌడుల అస్తిత్వాన్ని చాటుతూ పలువురు కవులు, రచయితలు గౌడుల ఆస్తిత్వాన్ని తమ రచనల ద్వారా తెలియజేశారు. వారిలో మామిండ్ల రామా గౌడ్, ఆచార్య ననుమాస స్వామి, నేరెళ్ల శ్రీనివాస్, కె. వి. ఎల్, కొంపెల్లి వెంకట్ గౌడ్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, మోత్కుల నారాయణ గౌడ్, డాక్టర్ పాండాల మహేశ్వర్, డాక్టర్ తండ హరీశ్ గౌడ్, మెరుగు మల్లేశం, నకిరెకంటి శ్రీనయ్య గౌడ్, పల్లె దీక్షిత మొదలగువారు గౌడుల అస్తిత్వాన్ని తమ రచనల ద్వారా చాటి చెప్పారు. గౌడ కులస్తుడు కాకపోయినా ప్రముఖ కవి అంబటి వెంకన్న రాసిన 'కల్లు పాట' గేయం ఎంతో ప్రాశస్త్యాన్ని సంతరించుకుంది. ఇదే స్పృహతో కవిత్వం రాస్తూ గౌడ జాతి అభ్యున్నతి కోసం పాటుపడుతూ గౌడ జాతి ఆత్మాభిమానాన్ని, గౌడుల జీవన విధానాన్ని చాటి చెబుతూ శీలం భద్రయ్య రాసిన కవితా సంపుటే ఈ 'ముస్తాదు'. '' మళ్ళీ నన్ను నా బాల్యానికీ, నా గ్రామానికీ తీసుకెళ్ళి మావాళ్ళం దరితోకలిసి వచ్చినట్లనిపించింది.



ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్...

## రవివర్మ చిత్రాలకు ప్రేరణ
# అంజనీబాయి మాల్పేకర్

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో"అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ.

ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పేకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పేకర్ (22 ఏప్రిల్ 1883 – 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి.

హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విద్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం.


కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల రూపకల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. "లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని", "ది హార్ట్‌బ్రోకన్" తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు.1958లో, కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు ఇచ్చే సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకొన్న మొట్ట మొదటి మహిళగా నిలిచింది అంజనీబాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

నినాదం మార్కెట్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### 166 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్‌లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు అనుగుణంగా కీలక వడ్డీ రేట్లను యథావిధిగా కొనసాగించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం 80,694.98 ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 80,834.43 పాయింట్ల గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,448.82 పాయింట్లకు పడిపోయింది. చివరకు 166.26 పతనమై.. 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో విప్రో, సన్ ఫార్మా, జియో ఫైనాన్షియల్, ఇండస్ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా అత్యధికంగా నష్టపోగా.. ఏషియన్ పేయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ (0.6 శాతం) మినహా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మీడియా, రియాల్టీ, ఫార్మా, ఎఫ్ఎంసీజీ ఒకటి నుంచి 2శాతం తగ్గాయి. ఇతర రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితమేనా..?

యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు ఒకటి నుంచి యూపీఐ చెల్లింపుల కోసం అగ్రిగేటర్ల నుంచి అధికారికంగా చార్జీలు వసూలు చేస్తున్న దేశంలోనే తొలి బ్యాంక్‌కుగా ఐసీఐసీఐ నిలుస్తుందని పలు నివేదిక పేర్కొన్నారు. అయితే, ఈ విషయంలో బ్యాంక్ అధికారికంగా సమాచారం ఇవ్వలేదు. జూన్ చివరలో కొత్త ఫీజుల నిర్మాణంపై ఐసీఐసీఐ బ్యాంక్ అగ్రిగేటర్లకు సమాచారం ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఎస్క్రో ఖాతాలను నిర్వహిస్తున్న చెల్లింపు అగ్రిగేటర్ల నుంచి బ్యాంకు 2 బేసిస్ పాయింట్లు (రూ. 100 లావాదేవీకి 2 పైసలు) ఛార్జీగా వసూలు చేస్తోందని సమాచారం. గరిష్ట పరిమితి లావాదేవీకి రూ.6గా నిర్ణయించారు. అదే సమయంలో నాన్–ఎస్క్రో ఖాతాలను నిర్వహిస్తున్న చెల్లింపు అగ్రిగేటర్ల నుంచి 4 బేసిస్ పాయింట్లు, గరిష్టంగా రూ.10 వసూలు చేయనున్నారు. అయితే, ఐసీఐసీఐ బ్యాంక్ మర్చంట్ అకౌంట్ నుంచి జరిగే లావాదేవీలపై ఎలాంటి చార్జీలు విధించడం లేదని నివేదికలున్నాయి. ప్రస్తుతం ఖాతాదారులు, వ్యాపారులకు ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. అయితే, జులై ప్రారంభంలో జరిగిన బీఎఫ్ఎస్ఐ సమ్మిట్ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఫ్రీ యూపీఐ సేవలు చాలాకాలంగా నిలకడగా ఉన్నాయన్నారు. ఇది కీలకమైన మౌలిక సదుపాయాలని.. ఈ సర్వీస్ ఉచితంగా అందుబాటులో ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోందని.. సబ్సిడీ ఉస్తుందన్నారు. డిజిటల్ చెల్లింపులపై మాట్లాడుతూ తన దృష్టిలో మంచి ఫలితాలు చూపించిందని ఆయన పేర్కొన్నారు. ఆర్‌బీఐ డేటా ప్రకారం.. జూన్‌లో 18.4 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. వార్షిక ప్రాతిపదికన 32శాతం వృద్ధిని నమోదు చేసింది. యూపీఐ, ఇతర చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉండడం సురక్షితమైంది.. స్థిరమైందని.. ఎవరైనా ఖర్చులు భరిస్తేనే స్థిరంగా ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. ప్రభుత్వమైనా.. మరెవరైనా అది కీలకం కాదని.. కీలకమైన విషయం సర్వీసుల ఖర్చును సమష్టిగా లేదంటే వినియోగదారుల తరఫున చెల్లించాలన్నారు. ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వం నుంచి సబ్సిడీపై ఆధారపడి ఉందని ఆర్‌బీఐ గవర్నర్ అంగీకరించారు. ఇంత పెద్ద ఎత్తున లావాదేవీలకు బ్యాంకులు, ఇతర వాటాదారులపై ప్రత్యక్ష ఖర్చు భారం లేదన్నారు.




# పసిడి పరుగులు..


### తులానికి రూ.99,020

బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. స్టాకిస్టుల నుంచి కొనుగోళ్లు జరుపడంతో ధరలు పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం రూ.200 పెరిగి తులానికి రూ.99,020కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.100 పెరిగి తులానికి రూ.98,600కి చేరింది. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.500 పెరిగి రూ.1,12,500కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ మాట్లాడుతూ బుధవారం సానుకూల ధోరణి కనిపించిందని.. డిమాండ్ కొనసాగడంతో ధరలు పెరిగాయని తెలిపారు. ఔషధ దిగుమతులపై కొత్త సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం హెచ్చరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తక్కువగానే మొదలై కాలక్రమేణా 250 శాతానికి పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. సెమీ కండక్టర్లు, చిప్‌లు సుంకాలకు సంబంధించి త్వరలో ప్రకటన వెలువడుతుందని ట్రంప్ పేర్కొన్నారు. సుంకాలపై అనిశ్చితి కారణంగా బంగారంపై రిస్క్ ప్రీమియం పెంచిందని తెలిపారు. త్వరల వెలువడనున్న ఫెడరల్ రిజర్వ్ సభ్యుల ప్రసంగాలపై పెట్టుబడిదారులు నిఘా వేసి ఉంచారని.. ఇది బులియన్ ధరల దిశపై మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు. మరో వైపు బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పడిపోయాయి. న్యూయార్క్‌లో గోల్డ్ స్పాట్ 17.51 తగ్గి ఔన్సుకు 3,363.35 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయంగా వెండి స్పాట్ 0.12 శాతం తగ్గి ఔన్సుకు 37.76కి చేరుకుంది. అంతర్జాతీయంగా ఔన్సుకు 3,360 కంటే తక్కువకు చేరుకోవడం వల్ల బంగారం ధరలు బలహీనంగా ఉన్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ (కమోడిటీ అండ్ కరెన్సీ) జతిన్ త్రివేది అన్నారు. గత కొన్ని రోజులుగా డాలర్ ఇండెక్స్ సానుకూల వృద్ధిని చూస్తుందని.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా బంగారం ధరలకు మద్దతు లభిస్తుందని చెప్పారు. వాణిజ్య ఉద్రిక్తతలు నిరంతరం పెరుగుతున్నాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా అన్నారు. యూరోపియన్ యూనియన్ డిమాండ్‌ను నెరవేర్చకపోతే 35శాతం వరకు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. ఈ క్రమంలో కొత్త సుంకాలు ఆర్థిక వ్యవస్థపై మరింత ఒత్తిడిని కలిగిస్తాయని.. ఇతరదేశాలతో అమెరికా వాణిజ్య చర్చలను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. ద్రవ్యోల్బణం పెరగడానికి తీయొచ్చని.. బంగారం ధరలకు మద్దతు ఇవ్వవచ్చని చెప్పారు.



## వాట్సప్‌లో సేఫ్టీ ఫీచర్.. గ్రూపులో చేరితే గత చరిత్ర ప్రత్యక్షం!

ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా వినియోగించే మెసేజింగ్ యాప్ వాట్సప్‌లో మరో కొత్త స్కామ్ నివారణ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. 'సేఫ్టీ ఓవర్‌వ్యూ' పేరిట దీన్ని లాంచ్ చేసింది. మీ కాంటాక్ట్ లిస్ట్‌లో లేని, తెలియని వ్యక్తులు మిమ్మల్ని ఏదైనా గ్రూప్‌లో యాడ్ చేసినపుడు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ఆ గ్రూప్‌నకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలియజేస్తుంది. ఫిషింగ్, స్కామ్‌ల నుంచి ముప్పు నుంచి ఎలా జాగ్రత్తపడాలో అందులో సూచనలు కనిపిస్తాయి. మోసాలు అరికట్టడంలో భాగంగా వాట్సప్ ఆ కోవకు చెందిన 6.8 మిలియన్ ఖాతాలను ఇప్పటికే బ్యాన్ చేసింది. ఈ చర్యల్లో భాగంగానే సేఫ్టీ ఓవర్‌వ్యూ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వాట్సప్ తన బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొంది. మీకు తెలియని వ్యక్తి మిమ్మల్ని గ్రూప్‌లో చేర్చినపుడు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ఇందులో మిమ్మల్ని యాడ్ చేసిన వ్యక్తి, గ్రూప్‌ను సృష్టించిన వ్యక్తికి సంబంధించిన సమాచారం, దాంట్లోని మొత్తం సభ్యులు, గ్రూప్‌ను ఏ తేదీన సృష్టించారనేది చూపిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా మీరు గ్రూపులో ఉండాలా? లేదా? అనేది నిర్ణయించుకోవచ్చు. అవసరమైతే గ్రూప్‌లో చేరేముందు ప్రీవియస్ చాట్‌ను కూడా చూడొచ్చు. ఇంతకు ముందు ఇలా ప్రీవియస్ చాట్‌ను చూసే వెసులుబాటు లేదు. ఎగ్జిట్ అవ్వాలనుకుంటే గ్రూప్‌లో మెసేజ్‌లను చూడకుండానే అవ్వొచ్చు. మీరు గ్రూప్‌లో ఉండాలనుకుంటే మాత్రం చెక్‌మార్క్ చేయాల్సి ఉంటుంది. అప్పటివరకు మెసేజ్ నోటిఫికేషన్లు మ్యూట్‌లోనే ఉంటాయి. స్టాక్ మార్కెట్, క్రిప్టో కరెన్సీల్లో ఇన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించిన పెట్టుబడి చిట్కాలంటూ కొందరు మనల్ని తెలీని గ్రూప్‌లో యాడ్ చేస్తుంటారు. అలాంటి సందర్భాల్లో ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. త్వరలో మరో ఫీచర్: కాంటాక్ట్ లిస్ట్‌లో లేని వ్యక్తి మీకు మెసేజ్ చేస్తే హెచ్చరిక వచ్చే విధంగా వాట్సప్ త్వరలో మరో ఫీచర్‌ను తీసుకురానుంది. చాట్‌ను ప్రారంభించడానికి ముందే ఆ వ్యక్తికి సంబం ధించి కొంత అదనపు సమాచారాన్ని చూపించే విధంగా దీన్ని రూపొందించనున్నారు. వాట్సప్‌లో జరిగే మోసాలను అరికట్టడమే లక్ష్యంగా కంపెనీ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.




## ఆర్‌బీఐ ప్రకటనకు ముందు అప్రమత్తత.. ఫ్లాట్‌గా మార్కెట్లు

ముంబయి: దేశీయ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలకు తోడు.. నేడు వెలువడనున్న ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 76.14 పాయింట్ల లాభంతో 80,786.39 వద్ద, నిఫ్టీ 11.2 పాయింట్ల లాభంతో 24,660.75 పాయింట్ల వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 16 పైసలు బలపడి 87.72గా కొనసాగుతోంది. రష్యా చమురు కొనుగోళ్లు.. 100% సుంకాలపై మాట మార్చిన ట్రంప్ నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, ట్రెంట్ షేర్లు రాణిస్తుండగా.. కోల్ ఇండియా, సిప్లా, టెక్ మహీంద్రా, టీసీఎస్, హీరో మోటార్స్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. సుంకాలపై ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా కదలాడుతున్నాయి.

### ఎమ్మెల్యేను కలిసిన కుషాయిగూడ

# మార్కెట్ కమిటీ సభ్యులు



**నాచారం, ఆగస్టు 6 (నినాదం) :** ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలసిన కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు. చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు. నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మార్కెట్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, ఎం రాజీ రెడ్డి, రవి పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిశీలన

### శామీర్ పేట్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు06, (నినాదం):** జిల్లా భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు.

### తెలంగాణ ఉద్యమ పితామహుడు

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనగ నిర్వహించారు మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు మల్కాజ్గిరి శాసనసభ్యులుశ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ గారి చేసిన త్యాగాలు, ఆలోచనలు ఎప్పటికీ ఆదర్శప్రాయమైనవే. వారి కలల తెలంగాణను సమగ్ర అభివృద్ధితో తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యంగా భావించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఉప్పల్ డివిజన్

### సత్యనగర్ కాలనీలో కోటి 50 లక్షల నిధులతో పనులు ప్రారంభం

### సమగ్రాభివృద్ధే లక్ష్యం

### కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు6,(నినాదం):** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. సత్యానగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడికతీత పనులను చేపట్టామని ఆమె తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లోనే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి, ట్రెజరర్ శివ కుమార్,కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్‌కు కార్పొరేటర్

# ఘన నివాళి



**నాచారం, ఆగస్టు 6 (నినాదం) :** స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్. జయశంకర్ జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా వాసుగౌడ్, పి ఆర్ ప్రవీణ్, చిగుళ్ల మల్లేష్, తిగుళ్ల శ్రీనివాస్, పద్మరెడ్డి, ఎస్వీ శ్రీనివాస్, శ్యామసుందర్ రెడ్డి, మన్నెం, ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నర్సింగరావు, బేతల మల్లేష్, రమేష్, వెంకట చారి, పిరు నాయక్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.

# దైవారాధనతో మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ లోని శ్రీ సంకట విమోచన వీరాంజనేయ ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యాంత్రిక జీవనానికి అలవాటు పడిన మానవాళికి దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి చక్రవర్తి ట్రెజరర్ వెంకట్రెడ్డి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, రామచందర్, రాజ్ కుమార్, ఓబయ్య, గంగాధర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, శంకర్,బాల మల్లేష్, కాలే నాగేష్, బలరాం, నార్లకంటి కుమార్, శ్రీకాంత్, ఉమాపతి, వేణుగోపాల్, సతీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బహుభాషా దేశంలో అనువాదం అవశ్యం

### గీతం కార్యశాలలో స్పష్టీకరించిన

### ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో



**జిన్నారం ఆగస్టు 6 (నినాదం):** బహు భాషలు మాట్లాడే మనదేశంలో అనువాదం ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను మరొకరు తెలుసుకోవడానికి ఇది అత్యావశ్యకమని ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల సృజనాత్మక రచన కార్యశాలలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొన్నారు. కార్యశాల ముగింపు సదస్సులో, అనువాదం యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం జెర్రీ పింటో ప్రసంగించారు. ఒక భాష నుంచి మరొక భాషకు పదాలను అనువదించే సాంప్రదాయ ఆలోచన కంటే అనువాదం చాలా ప్రాథమికమైనదని ఆయన నొక్కి చెప్పారు. ప్రసంగం అనేది అనువాద చర్యగా పింటో అభివర్ణించారు. ఒక వ్యక్తి మాట్లాడే టప్పుడు, గాలి స్వర తంతువుల ద్వారా వెళుతుందన్నారు. ఒక పదార్థ మాధ్యమం ద్వారా మరొక వ్యక్తి కర్ణభేరిలోకి ప్రయాణించే కంపనాలను సృష్టిస్తుందని చెప్పారు. మెదడులోని ఎలక్ట్రోకెమికల్ సిగ్నళ్ళుగా మారి, అక్కడ అవి అర్థంలోకి రూపాంతరం చెందుతా యన్నారు. మాట్లాడటం, వినడం యొక్క ప్రతి చర్యలో, మనం యాంత్రిక శక్తి నుంచి ఎలక్ట్రోకెమికల్ శక్తికి, తిరిగి ప్రసంగానికి అనువదిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిర్దిష్ట అజెండాలతో తరచుగా ఉపయోగించే భాష కవిత్వం, సాహిత్యంలో పవిత్ర మూలాలను కలిగి ఉందని, లిపిలు భాషా పరిణామంలో మైలురాళ్ళగా ఎలా ఉన్నాయో జెర్రీ వివరించారు. పండితుడు జీ.ఎన్. దేవిని ఉటంకిస్తూ, భారతదేశంలో 1,037 భాషలున్నాయన్నారు. ఈ భాషా సంపదలను సంరక్షించడం, అర్థం చేసుకోవడంలో అనువాదం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అనువాదం లేకుండా ప్రజలు విభిన్న సాహిత్యాలను పొందలేరన్నారు. కొన్నిసార్లు అనువాదాలు కూడా అసలు సారాంశాన్ని ప్రతిబింబించలేవని, అటువంటప్పుడు వీలైతే మూల గ్రంథాలను చూడడం ఉత్తమ మార్గంగా ఆయన అభివర్ణించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో అనువాద పాత్రపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, సాధారణ సాంకేతిక అనువాదాలు త్వరలో ఆటోమేటెడ్ కావచ్చేమో గానీ, సాహిత్య అనువాద కళ భర్తీ చేయలేనిదిగా ఉంటుందని పింటో అంచనా వేశారు. బైబిల్ మాదిరి అనువాదం ఎప్పుడూ పూర్తి కాదని, కానీ విధానం, అవగాహనలో సమూల మార్పులతో ఇది నిరంతరం అభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ భాషలను అన్వేషించడానికి తమకు తాము కట్టుబడి ఉండాలని సదస్యులకు సూచించారు. రాబోయే 12 నెలల్లో, 12 వేర్వేరు భారతీయ భాషలలో ప్రతిదానిలో కనీసం ఒక పుస్తకాన్ని కొనుగోలు చేసి వాటిని చదవమని విద్యార్థులను జెర్రీ పింటో ప్రోత్సహించారు. ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ సయంతన్ మండల్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, సుసంపన్నమైన సాహిత్య అనుభవాన్ని పొందారు.

# సిటీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**మహేశ్వరం, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ ఉద్యమానికి బీజం వేసిన గొప్ప సిద్ధాంతకర్త, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశాదీపం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని సిటీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ తెలంగాణ ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధి కలగాలని జీవితాంతం పోరాడారు. వేలాది సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం రగిలించారు. కళాశాల సిబ్బంది మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బౌద్ధిక బలాన్ని అందించిన యోధుడు. ఆయన ఆశయాలే మన మార్గదర్శకం అని భావోద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు జయశంకర్ గారి జీవితంపై ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతలోనే జోహార్ ప్రొఫెసర్ జయశంకర్ అనే నినాదాలు ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో జయశంకర్ సార్ పాత్రను గుర్తు చేస్తూ, యువతలో ఆయన ఆశయాలను నాటేలా సాగింది.

# జయశంకర్ సార్ కృషి తెలంగాణ ఫలితం



**మహేశ్వరం, ఆగస్టు 6 (నినాదం):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బుధవారం విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్. విద్యాసాగర్ పూలు అర్పించారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ఉద్యమం విజయవంతమై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి జయశంకర్ సార్ కారణమని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. అటువంటి నిస్వార్థ, నిజాయితీపరుడైన జయశంకర్ సార్ పేరుని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. జయశంకర్ సార్ ఆశయాలని కొనసాగించడానికి అందరూ కృషి చేయాలని రిజిస్ట్రార్ పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన అవిరామ కృషిని విస్తరణ సంచాలకులు డాక్టర్ ఏం.యాకాద్రి, సీడ్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ సెంటర్ డైరెక్టర్ మరియు విశ్వవిద్యాలయం సెల్ ఆఫీసర్ ఇన్ చార్జి డాక్టర్ సిహెచ్ . దామోదర రాజు, ఇతరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జయశంకర్ సార్‌కి ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ సార్ అమర్ రహే అని నినాదాలు ఇచ్చారు.

# కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



**జిన్నారం ఆగస్టు 6 (నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పటేల్ గూడ పరిధి సిద్ధార్థ ఎన్ క్లేవ్ కాలనీలో శ్రీ శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం. హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అసోసియేషన్ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... గతంలో ఈ గుడి చాలా చిన్నగా ఉండేదని చెరువులో చేపలు పట్టే మత్స్యకారులు అమ్మవారికి పూజలు చేసేవారని. ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని గుడిని పెద్దగా నిర్మించి ఈరోజు విగ్రహ ప్రతిష్ఠ జరుపుకుంటున్న నందుకు కాలోని వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి. మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్. శ్రీధర్ రెడ్డి. రాకేష్ గుప్తా. నాగరాజు. షణ్ముఖ. సిద్ధార్థ ఎన్ క్లేవ్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కంచర్ల ప్రమోద్. ఉపాధ్యక్షులు రసకట్ల చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శి జిబి అబ్రహం. కోశాధికారి గాడిసంపత్ కుమార్. ఉప కార్యదర్శులు సాంబశివరావు. రామకృష్ణారెడ్డి. కాలనీవాసులు తదితరులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమం కూడా ఇక్కడ ఏర్పాటు చేశారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రోడ్డు నం.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను కొలను హనుమంత రెడ్డికి ఏకరువు పెట్టారు. స్థానిక ప్రజల సమస్యపై హనుమంత రెడ్డి స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకీల్, బొమ్రాజ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాల నూతన వసతిగృహాలు నిర్మించాలి






### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా

**చేవెళ్ల, ఆగస్టు 06(నినాదం):** మహిళ కళాశాల నూతన వసతి గృహంను నిర్మించాలని ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బేగరి అరుణ్ కుమార్ ఎర్రవలి శ్రీనివాసులు అన్నారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సి బాలికల బాలుర నూతన వసతి గృహాలు నిర్మించాలని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో చేవెళ్లకు ఎస్సీ బాలికల బాలుర కళాశాల హాస్టల్స్ మంజూరు అయ్యాయని అప్పటినుంచి ఇప్పటివరకు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక అద్దె భవనాల యజమానులు హాస్టల్స్ నిర్వహణ కోసం భవనాలను ఇవ్వకపోవడం వల్ల హాస్టల్స్ మూతపడే ప్రమాదం ఉందని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన ఎస్సీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.

కళాశాల వసతి గృహాలు నిర్మించకపోవడం వల్ల ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు చాలామంది విద్యకు దూరం అయ్యారని, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే నూతన భవనాలు నిర్మించాలని అన్నారు చేవెళ్ల ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఎందుకు ఎస్సీ బాలురు బాలికల సమస్యలు పట్టించుకోవడం లేదు అని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన కళాశాల వసతి గృహాలు నిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మాల చందు, మణి గౌడ్, భరత్ ,సాయి చరణ్, వినీత్, సన్నీ గౌడ్, రాము, అభిరామ్, విష్ణు, వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణారెడ్డి

### ఎముకలు, కీళ్ల వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం ఉచిత వైద్య పరీక్షలు



**చేవెళ్ల, ఆగస్టు 06 (నినాదం):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రిలో ఈనెల 10 వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డా. రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులతో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం ఉచితంగా చేస్తామని వెల్లడించారు. గత ఆరు నెలల కాలంలో 45 మందికి మోకీలు మార్పిడి, తుంటి ఎముక మార్పిడి చికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు డా. సాయి విక్రాంత్, వంశీ ఉన్నారు.

### తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

### జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ సిద్ధాంతకర్త అభినవ గాంధీ మన ప్రొఫెసర్ జయశంకర్ సారేనని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జవహర్ నగర్ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకర్త తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై అనేక పుస్తకాలు రచించిన కవి తెలంగాణ కాక దేశంలో ఇతర ప్రాంతాల్లో విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకత గురించి ప్రసంగాలు చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. జయశంకర్ ఆస్తిని జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహానుభావుడన్నారు. తెలంగాణని ప్రతి పల్లె ఆయన మాటతో పోరాట స్ఫూర్తితో ఆయన తిరగని ప్రాంతం తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు జాతీయ అంతర్జాతీయ వేదికల మీద విశ్వవిద్యాలయాల్లో పరిశోధన సంస్థలలో సభలు సమావేశాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంతటి మహానుభావుడు జూన్ 21, 2011వ తేదీన నూతన తెలంగాణ రాష్ట్రాన్ని కండ్ల ముందు చూడకముందే మరణించాడని ఆయన మరణం తెలంగాణ కే కాకా భారతదేశానికి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మండల సురేందర్, సోమాచారి, విశ్వకర్మ ఐక్య సంఘం సభ్యులు రమేష్ చారి , దయకరాచారి, రమేష్ చారి, జవహర్ నగర్ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి వంశీ వర్షిని దంపతుల కూతురు కర్ణ వేదన ఫంక్షన్ పట్టణంలోని వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఎంత ఎదిగిన కన్నతల్లిని ఉన్న ఊరును మరచిపోవద్దని మా గ్రామానికి చెందిన తమ్ముడు లాంటి వ్యక్తి రాచపల్లి వంశీ తన కూతురు కర్ణ వేదనం కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం సంతోషంగా ఉందని నేను వెళ్లి ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ నాయకులు జెకె నాయకులు జవ్వాజి చిరంజీవి రాపర్తి అఖిల్ గౌడ్ తో కటుకోజ్వల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని మదీనా కాంప్లెక్స్లో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఈఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పెగడపల్లి మోడల్ స్కూల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు6 (నినాదం) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్లో బుధవారం కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా వెళ్లి తనిఖీ చేసి అక్కడి పరిసరాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని విద్యా బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, వంట సరుకులను నాణ్యతంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు కలెక్టర్ సూచించారు. అలాగే కిచెన్ గార్డెన్లో కూరగాయల మొక్కల పెంపకాన్ని ఏర్పాటు చేసుకోవాలని, టీచర్లు సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డి.ఈ.ఓ రాము, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయ శంకర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రొ. జయశంకర్ ఆశయాల సాధన కోసం విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్- ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్ , స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకాడమిక్ – కోర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్ , రాజ్ కుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుష్మా, డాక్టర్ రవి ప్రకాష్, ప్రశాంత్ , రమేష్ వాలంటీర్లు, విద్యార్థులు తదితదరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని ఇద్దరు కూలీల మృతి



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని మడిపల్లి గేట్ సమీపంలో ఇద్దరు కూలీలు ఓ రైలు ఢీకొని మృతి చెందారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రం షియా నీ జిల్లా చికిలి గ్రామానికి చెందిన దిలీప్ కుమార్(25) అనే యువకుడు, మహారాష్ట్ర నాగపూర్ జిల్లా సీతాబర్ గ్రామానికి చెందిన అఖిలేష్(25) అనే యువకులు జమ్మికుంట పట్టణంలోని ఓ సిమెంట్ బ్రిక్స్ లో పనిచేయడానికి మంగళవారం సాయంత్రం వచ్చారు. బహిర్భూమికి వెళ్లేందుకు మడిపల్లి గేట్ సమీపంలో నుండి కొద్ది దూరము వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రైలు పట్టాలు దాటుతుండగా ఎక్స్ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## మల్యాలలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**మల్యాల ,ఆగస్టు 6 (నినాదం):**
మల్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీడీవో స్వాతి? డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి

**పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**







**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 6 (నినాదం):** తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ ఛలో డిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

**బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్నాం**

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్**





**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని,దానికి మద్దతుగా అసెంబ్లీ లో,క్యాబినెట్ లో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపామని కేంద్రంలోని బీజేపీ లోకసభలో బీసీ రిజర్వేషన్ చేయించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులతో పాటు పాల్గొన్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి,గవర్నర్ దగ్గరికి పంపామని వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**హస్తినలో ఆమాత్యులతొ ప్రణవ్..**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుట కొరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి యువనేత ప్రణవ్ బయలుదేరి వెళ్లారు. ఢిల్లీలో రాష్ట్ర మంత్రుల తోనే కాకుండా కేంద్ర నాయకులతో సహా అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ఢిల్లీలో కూడా తన హవా కొనసాగించారు. మంత్రులతో మాట్లాడుతూ నాయకులను సమన్వయ పరిస్థితి అందరితో కలివిడిగా ఉండి తన నాయకత్వ లక్షణాలను చూపెట్టారు. నాయకుడు అంటే ఇలా ఉండాలి అనే విధంగా ప్రణవ్ ప్రవర్తన ఉందని స్థానిక నేతలు కొనియాడారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

**16 తులాల బంగారు నగల స్వాధీనం**

**డీఎస్పీ రఘుచందర్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 6( నినాదం) :** అంతర్ జిల్లా దొంగ ను పట్టుకొన్నామని అతని వద్ద నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం రాయికల్ మండలం లోని అయోధ్య గ్రామానికి చెందిన అత్తినేని చంద్రమోహన్ అనే నేరస్తుడు ఇదివరకే పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లాడని ఇతనిపై పి. డి యాక్ట్ తోపాటు 25 కేసులు ఉన్నాయని డిఎస్పీ పేర్కొన్నారు. బుధవారం రోజు శంఖుల పల్లె వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయం లో నిందితుడు మోహన్ ను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. నిందితుడిని విచారించగా గతంలో జరిగిన 7 దొంగతనాల్లో పాల్పడినట్లు ఒప్పుకొన్నాడని డిఎస్పీ పేర్కొన్నారు. అతని వద్ద నుంచి 16 తులాల బంగారు నగలను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని స్టేషనుకు తరలించి రిమాండ్ కై కోర్టు అనంతరం జైలు కు తరలించినట్లు డిఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు. అయన వెంట టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్ తోపాటు పోలీసులు ఉన్నారు.


# ముంపు ప్రాంతాలను సందర్శించిన మునిసిపల్ కమిషనర్



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలలో ముంపు ప్రాంతాలను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన తుడి రవిచందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హౌసింగ్ బోర్డు కాలనీ లో నాలాపై అక్రమంగా కబ్జా చేసిన వారికి టౌన్ ప్లానింగ్ అధికారులచే నోటిసులు జారి చేయాలని ఆదేశించినట్లు అయన తెలిపారు. కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో వినాయక నిమజనం పనులను బుధవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ పరిశీలించారు. రానున్న వినయక నిమజ్జనానికి అవసరమగు క్రేన్లను వెళ్ళే దారులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ లు నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, దీపిక, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదా నందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

**8న ప్రాయశ్చిత్త హెూమం**



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమావాణి, ఊరడి సుధాకర్ రెడ్డి-సుగుణ, పీవీ నరేష్, సారయ్య- సుజాత, చందా నగేష్- జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. 6న నిత్య హెూమం, ఆదివాస హెూమం, జల, క్షీరాధివాసం, నిత్య పూర్ణాహుతి, 7న మూర్తులకు పంచామృతాభిషేకం, వాస్తు హెూమం, నిత్య పూర్ణాహుతి, ఫల, పుష్క, శయ్యాధివాసం, ధాన్యాధివాస, 8న ప్రాయశ్చిత్త హెూమం, మహా పూర్ణాహుతి, ఉదయం 11.15గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రాణ ప్రతిష్ఠా, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కమిష నర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. విద్యార్థి దశ నుంచే తెలం'గానం' ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారన్నారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు జయంశకర్ అన్నారు. తెలంగాణ డిమాండ్ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసారన్నారు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో



**మల్యాల, ఆగస్టు 6 (నినాదం):** జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పులి మధుసూదన్ గౌడ్ బుధవారం మల్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రజల నుండి స్వీకరించిన భూభారతి దరఖాస్తుల నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. భూభారతి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు .తాసిల్దారు వసంత ,ఆర్ ఐ లు తిరుపతి, రాణి, సిబ్బంది ఉన్నారు.

# మహనీయుల జీవితాలు.. తెలంగాణ ప్రజలకు ఆదర్శాలు

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి**



**జమ్మికుంట, ఆగస్టు 6 (నినాదం) :** మహనీయుల జీవితాలు తెలంగాణ ప్రజలకు ఆదర్శాలని వారి జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలను నిర్వహించడం శుభసూచకాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్వాప్నికులు, 'నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ' అనే సైద్ధాంతిక నిబద్ధతతో రాష్ట్ర సాధనోద్యమ భావజాల వ్యాప్తి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి,ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని ,తెలంగాణ చైతన్యానికి ప్రత్యేక గద్దర్ అన్నా అని అణగారిన వర్గాల పోరాట స్ఫూర్తిగా పాట రూపంలో విలుగొందిన గొప్ప మహనీయుడు గద్దర్ అన్న అని అన్నారు.ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధనకోసం అనుసరించాల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను అమలుచేసేదిశగా,ప్రారంభించిన మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది అన్నారు. ప్రజలు చేపట్టిన ఉద్యమ కార్యాచరణకు అనుగుణమైన దిశగా వారిచ్చిన సలహాలు, సూచనలు, ఉద్యమంలో కొండంత ధైర్యాన్ని అందించాయని నాయకులు కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, తన ఆశయాలకు అనుగుణంగా సాగించి, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనం అందించే ఘన నివాళి అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి,మండల అధ్యక్షుడు రావులరాజా బాబు,రాజీరు, రాజయ్యా,సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, వైకుంఠం, సారయ్య,బూమ్ రెడ్డి,చిరంజీవి,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో ఉద్యమకారులకు టికెట్లు కేటాయించాలి..**

తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి సముచిత స్థానం కల్పించాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఎక్కటి సంజీవరెడ్డి కోరారు. బుధవారం ఇల్లంతకుంటలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు టికెట్లు కేటాయిస్తే మేమే గెలిపించుకుంటామని అవసరమైతే ఇంటికి ఒక రూపాయి చందాలు తీసుకొని వారి గెలుపుకు కృషి చేస్తామని ఇది రాష్ట్ర కమిటీ లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. కచ్చితంగా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# 13 నాటికి ఇందిరమ్మ ఇండ్లు 20 శాతం గ్రౌండ్ కావాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం):** ఈనెల 13 నాటికి నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు.ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు.వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ,భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**కమలాపూర్, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి మండల అభివృద్ధి అధికారి జి బాబు, సిబ్బంది పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యక్రమ అధికారి రమేష్, సూపరింటెండెంట్ రాజేశ్వరి, పంచాయతీ అధికారి చైతన్య రెడ్డి,సరిత, ఉపాది హామి సిబ్బంది కార్తీక్ పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి



**కమలాపూర్, ఆగస్టు 6 (నినాదం):** ఈ నెల 19 నుండి నాలుగు రోజుల పాటు హైదరాబాద్ లో జరిగే తెలంగాణ సి పి ఐ పార్టీ రాష్ట్ర4వ మహాసభలను విజయవంతం చేయాలని సి పి ఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు.మండల జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల గోడపత్రికను బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద పీడిత ప్రజల పక్షాన నిత్యం పోరాడే సి పి ఐ పార్టీ రాష్ట్ర 4వ,మహాసభల జయప్రదం చేయాలన్నారు. ఎర్రజెండా చేతిలో పట్టుకొని లక్షలాది మంది సభకు హాజరు కావాలన్నారు.పార్టీ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వీరులు తెలంగాణకు లక్షలాది సాగుభూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు.నిత్యం ప్రజలకు రైతాంగానికి కార్మికులకు కర్షకుల సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే వరకు ప్రభుత్వంపై నిత్యం పోరాడి ప్రజలకు అందే విధంగాకృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు.గత పోరాటాలపై కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలపై ఈ మహాసభలో చర్చించి రాబోయే కొత్త నాయకత్వాన్ని ఏర్పరచుకొని, తెలంగాణ అభివృద్ధిలో తోడ్పాటు అందించి భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలే, కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలుగా తీసుకొని మహాసభ తీర్మానాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కు రాజు గౌడ్, ధర్మల రామ్మూర్తి జేరిపోతుల లచ్చయ్య, వస్తువుల ఇందిరా, పల్లెపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**మిర్యాలగూడ ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.ఏ.ఓ. శ్రీనివాస్ శర్మ, టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జమాల్, సిబ్బందితోపాటు సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం,వెంకన్న, మంద సైదులు పాల్గొన్నారు.

## సింహగర్జన సభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు



**మహదేవపూర్ ఆగస్టు 6, (నినాదం):** 13న హైదరా బాదులో జరిగే వికలాంగుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనుబంధ వికలాంగుల సంగం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించే వికలాంగుల సింహం గర్జన సభకు మండలంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వికలాంగులకు 6000, వితంతు,వృద్ధాప్య, ఒంటరి మహిళ, చేనేత, బీడీ కార్మికులకు, గౌడ్లకు 4000 రూపాయలు ఇచ్చిన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ ఆధ్వర్యంలో బహిరంగ సభకు హాజరుకావాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కొమురక్క, టౌన్ అధ్యక్షుడు ముస్తాక్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవితేజ, సదానందం, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భోజన నాణ్యతపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు





### అటవీ మండలంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ శర్మ

**మహాదేవపూర్ ఆగస్ట్ 6,( నినాదం):** భోజన నాణ్యత పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల అటవీ మండలమైన పలిమెల మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పంకెనలో కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఆరవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, వంటగది,సైన్స్ ల్యాబ్ లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని నాణ్యత లోపించకుండా చూసుకోవాలని ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు రాబట్టని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులు ఎమ్మార్పీ భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరు ను పరిశీలించి ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. మండలంలోని మోడేడులో దట్టమైన అడవిలో పర్యటించి అటవీ శాఖ వాచ్ టవర్ అడవుల సంరక్షణ పెంపకానికి తీసుకుంటున్న చర్యలను చూసి వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు కాలీగా ఉన్న అటవీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల భవనాన్ని మార్చండి

### ఉప్పునీటితో విద్యార్థులకు విష జ్వరాలు

### మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆవాజ్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు6 (నినాదం):** పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామ శివారులో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల భవనాన్ని వేరే చోటికి మార్చాలని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.జబ్బార్, జిల్లా కార్యదర్శి ఎండి.పెద్ద ఖాజ డిమాండ్ చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపాల్ అజయ్, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో బాత్రూం లు సక్రమంగా లేవని, మురికి వాసన, దుర్గంధం వెదజల్లుతున్నదని పేర్కొన్నారు. ఉప్పు నీళ్ళు విద్యార్థులు వాడడం వల్ల గజ్జి, తామర, ఉష జ్వరాలు వస్తున్నాయని, రేకుల షెడ్డు లో పాఠశాల, వసతి ఏర్పాటు చేయడం వల్ల ఉక్క పోతతో విద్యార్థులు నిద్ర పట్టక సరికొత్త జబ్బులకు గురవుతున్నారని వారన్నారు. సన్నబియ్యం అన్నం వండడం లేదని, రీసైక్లింగ్ చేసిన బియ్యం వంట చేయడం వల్ల అది వేడి తగ్గితే గట్టి ముద్ద ఏర్పడి తినడానికి రావడం లేదని, విద్యార్థులు సరిగ్గా ఆహారం తినలేక పోతున్నారని చెప్పారు. గురుకుల పాఠశాలకు ప్రభుత్వ సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే భవనాన్ని జిల్లా కేంద్రానికి మార్చాలని వారు డిమాండ్ చేశారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ వెంకటేషులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. గ్రామాల నుండి మొదలుపెడితే విదేశాలలో సైతం మేధావులతో చర్చించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకులు బాగుపడతాయని నమ్మిన సిద్ధాంతకర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సృజన, మధుసూదన్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ శ్రీమతి కవిత అధ్యాపకులు, చక్రవర్తి వి. శ్రీనివాస్, శరత్, సుఖేష్ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుతో గెలిస్తే నాయకులు కాలేరు

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం):** డబ్బుతో గెలిస్తే ప్రజా నాయకులు కాలేరని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేసిన ప్రసంగంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనవసర వ్యాఖ్యలు చేసి గందరగోళానికి గురి చేయడం సరికాదని అన్నారు. ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో 700 మందికి ఇల్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమం అన్న సోయి మరిచిపోయి పది సంవత్సరాలు మంత్రిగా చేసిన మాట్లాడరాకపోవడం ఏమిటని ప్రశ్నించారు పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పేదోడు పేదోడుగానే ఉన్నాడని నాయకులు మాత్రం లక్షల కోట్లు పంచుకొని ప్రజలకు చేసింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకునేందుకు రాజకీయ వేదిక కాదని స్పష్టం చేశారు. ఎస్ ఆర్ ఎస్ సి నీళ్లను సూర్యాపేటకు తీసుకువచ్చిన ఘనత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. పదేళ్లు పేదలకు దొడ్డు బియ్యం టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే సన్నబియ్యం పంపిణీ చేసి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**మహాదేవపూర్ ఆగస్టు 6 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా కార్యాలయాలతో పాటు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసిల్దార్ రామారావు, పలిమెల తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏ ఓ సుప్రజ్యోతి, ఉద్యమకారులు కలికోట దేవేందర్, ఆన్కారి ప్రభాకర్, అక్రముద్దీన్, జాడిగట్టయ్య, జనగామ కోసం తో పాటు ఆయా శాఖల కార్యాలయంలో ఆ శాఖ అధికారులు పాల్గొని నివాళులర్పించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**చింతపల్లి, ఆగస్టు 6 (నినాదం):** జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు మండలంలోని సిరి ఫంక్షన్ హాల్ లో విద్యార్థులకు, గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పై బుధవారం స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో సిబ్బంది, వైద్య సిబ్బంది తోపాటు జాగృతి కళాబృందంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు వినియోగించి జీవితాలను నాశనం చేసుకోరాదని ఆయన హితవు పలికారు. మత్తు పదార్థాలను విక్రయించినా లేదా వినియోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది రవి నాయక్ సి పి ఆర్. చేసే విధానాన్ని ప్రదర్శనలతో వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వివిధ కళాశాలల విద్యార్థులు, గ్రామ ప్రజలు, హెడ్ కానిస్టేబుల్ సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల సమయంలోనే తప్పుడు ఆరోపణలు...

### బ్లాక్ మెయిల్‌కు లొంగను.. పరిష్కారానికి సిద్ధం

### వ్యాపార విద్యాసంస్థలను అబాసుపాలు చేస్తూ పైశాచిక ఆనందం

### చివరకు నా కుటుంబాన్ని మట్టు పెట్టేందుకు హత్యాయత్నం

### పారిశ్రామికవేత్త కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ స్పష్టం




**కోదాడ,ఆగస్టు 6(నినాదం):** ప్రతి విద్యా సంవత్సరం అడ్మిషన్ల సమయంలో కోదాడ పట్టణంలోని కిట్స్ కళాశాలపై కొంతమంది వ్యక్తులు పనిగట్టుకుని తప్పుడు ఆరోపణలు చేయటం పరిపాటిగా మారిందని . వారు తాను చేసే ప్రతి పనికి అడ్డు తగులుతూ నష్టం చేస్తున్నారని , తమ విద్యాసంస్థలపై చేసిన ఆరోపణలు తప్పని ప్రతి సందర్భంలోనూ అధికారులు తేల్చి చెప్పారని పారిశ్రామికవేత్త కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ స్పష్టం చేశారు .గత 15 సంవత్సరాలుగా పలువురు తన వ్యాపార విద్యాసంస్థలను అబాసు పాలు చేస్తూ తనను తన కుటుంబ సభ్యులను మానసిక హింసకు గురి చేస్తున్నారని అయితే తాను వారి బ్లాక్ మెయిలింగ్ కు తలవంచేది లేదని సానుకూల పరిష్కారానికి మాత్రం తాను సిద్ధంగా ఉన్నానని బుధవారం తన కళాశాలలో విలేకరులతో తన గోడును వెళ్ళబోసుకున్నారు... 2006లో కళాశాల నిర్వహణకు తప్పుడు అనుమతులు తెచ్చిన గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ లు ఇప్పుడు తనపై తప్పుడు ధృవపత్రాలతో కళాశాల అనుమతి తెచ్చానని ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే తాను ఏఐసీటీఈ తప్పును సరిదిద్ది వాస్తవ ధృపత్రాలను సమర్పించాన ని అయినప్పటికీ తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.. గతంలో వారు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులలో ఆర్థిక సాయం అందించే విషయాన్ని గుర్తు చేశారు.. ఏఐసీటీఈ జేఎన్టీయూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ తనను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు.. ఈ అంశాలపై నిజనిర్ధారణగా ఏఐసిటి ముగ్గురు సభ్యులకమిటీని ఏర్పాటు చేసిందని దాని ఎదుట ఇరువురము అభిప్రాయాలను స్పష్టం చేశామని సదరు కమిటీ వారుకావాలని కళాశాలపై ఆరోపణలు చేస్తున్నట్టు స్పష్టం చేసినట్లు నివేదికను విలేకరులకు చూపించారు... హైకోర్టులో సైతం తనకు సానుకూలంగా తీర్పు వచ్చిందన్నారు.. చివరకు నా కుటుంబాన్ని మట్టు పెట్టేందుకు హైదరాబాదు నుండి కోదాడకు వస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారిపై తన వాహనాన్ని నిలిపి అద్దాలు పగలగొట్టి పెప్పర్ స్ప్రే చల్లి దాడి చేశారని చివెంల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులుఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు.. గతంలో కాంతారావు పై జరిగిన దాడిలో తన ప్రమేయం లేకున్నప్పటికీ కేసులో ఇరికించారని పేర్కొన్నారు.... మహిళఇంజనీరింగ్ కళాశాలను నిబద్ధతగా నిర్వహిస్తున్నానని.. తనపై వ్యక్తిగత ఆర్థిక ఆరోపణలు చేస్తున్న గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ .వెంపటి వెంకటేశ్వరరావు లు తమ వద్ద ఉన్న ఆధారాలతో నిజాయితీగల మధ్యవర్తుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకునేందుకు గురు శుక్రవారం లో కోదాడలోని తన మిల్లు ఆవరణలో సిద్ధంగా ఉన్నానని విలేకరులకు స్పష్టీకరించారు.

# గ్రామీణ వ్యవసాయంపై విద్యార్థుల విశ్లేషణ

**కమలాపూర్ ఆగస్టు 6 (నినాదం):** మండలంలోని గూడూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థినుల బృందం బుదవారం మండలంలోని గూడూరు గ్రామంలో రైతు వేదికలో గ్రామిక భాగస్వామ్య విశ్లేషణ ( పి.ఆర్.ఎ)అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు గ్రామము యొక్క మ్యాప్, గ్రామ వనరులు,జనాభా,వ్యవసాయ పద్ధతులు, పండించే పంటల అంశాలపై గ్రామ రైతులతో కలసి విశ్లేషణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ అంకతి సాంబయ్య, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి బి ప్రశాంత్, రైతులు ఎస్ సాంబయ్య, ఎన్ బద్రయ్య, పి వెంకటేశ్వర్లు, ఎమ్ చంద్రశేఖర్,కళాశాల ప్రొఫెసర్ కె గోపిక, ఆర్ కె వి కె శాస్త్రవేత్త డా విశ్వతేజ, కళాశాల విద్యార్థినులు సి చందన, వి ఇందు, ఎమ్ మేఘన,ఎమ్ నాగలక్ష్మి, బి లక్ష్మీ ,తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా
# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06 (నినాదం) :** ఆచార్య జయశంకర్ ఆశలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో తెలంగాణ సాధన కొరకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. జయశంకర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తెలంగాణ సాధన కొరకు కృషిచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకర్త ఆచార్య జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సహాయకర్తగా విశేష సేవలు అందించారని, తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని అన్నారు. ఇలాంటి మహనీయుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషిచేసి జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా రమణా అధికారి రాంచందర్, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ దే హవా

**రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన విజయవంతం**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**



**పెద్దపల్లి,ఆగస్టు6 (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి మంచి ఆధరణ లభిస్తోందని, ఇదే జోరును కొనసాగించి రాబోయే ఎన్నికల్లో బీజేపీ దే హవా కొనసాగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు పర్యటన విజయవంతం చేసిన పెద్దపల్లి జిల్లా కార్యకర్తలు, నాయ కులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఓటమిని ముందే గుర్తించిన కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి జంకుతోందన్నారు.బిసి రిజర్వేషన్ పేరుతో చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలకు చరమగీతం పాడుతామని స్పష్టం చేశారు. ఎంపిటీసి జడ్పిటీసి, సర్పంచ్, మున్సిపాలిటీ, సింగిల్ విండో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కమలం జెండా ఎగర డం ఖాయమన్నారు.నల్లా మనోహరరెడ్డి చేరిక బీజేపీకి అదనపు బలం పెరిగిందన్న ఆయన,కాంగ్రెస్, బిఆర్ఎస్, తదితర పార్టీలకు చెందిన మరింత మంది బిజెపిలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని సంజీవరెడ్డి ప్రకటించారు.

# వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

**ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 06(నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లోని ప్రతి వార్డు,ఆపరేషన్ థియేటర్,ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునారవృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని,ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని,బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని,కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుధ్య సేవలు కూడా ఉండాలని,దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.అలాగే ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లా రాజిరెడ్డిపై అరెస్ట్ వారెంట్ జారీ చేసిన కోర్టు



**మంథని ఆగస్టు 6 (నినాదం) :** మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ మురళి అలియాస్ మీసన్న అలియాస్ మలోక్ అలియాస్ దేశ్ పాండే అలియాస్ లక్ష్మణ్ ను ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చతిస్గడ్ రాష్ట్ర కాంకేర్ జిల్లా సెషన్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బుధవారం కాంకేర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్ కే సేతీయ, కానిస్టేబుల్ మనోహర్ లు స్థానిక పోలీసులతో కలిసి మల్లా రాజిరెడ్డి స్వగ్రామం శాస్త్రులపల్లి వెళ్లి ఆయన నివాసంలో ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసును అంటించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ మల్లా రాజిరెడ్డి పై క్రైమ్ నెంబర్ 09/2025 ప్రకారం వివిధ సెక్షన్ల క్రింద కేసులు బీ ఎన్ ఎస్ 191(2), 191(3), 190, 109, బీ ఎన్ ఎస్ 25, 27,అంసెట్ 13, 38(2), 39(2) యూ ఏ పి ఏ, సెక్షన్ల క్రింద కేసులు నమోదయాయని, కాంకేర్ జిల్లా స్పెషల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని వచ్చే నెల 11న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంటుందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**మంథని టౌన్ ఆగస్టు6 (నినాదం):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఐక్యూఏసి, చరిత్ర, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరశయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆచార్య జయశంకర్ కృషి శ్లాఘనీయమని కొనియాడారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ తెలంగాణకు 1956 నుంచి నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాన్ని వెలికి తీసి తెలంగాణ సమాజాన్ని జాగృతి పరచడంలో తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, కృష్ణ ,శేఖర్, ఫర్జానా, మానస, రజిత బోధనేతర సిబ్బంది రాజు, సురేష్ , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై
# సిబిఐ విచారణ జరపాలి

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06(నినాదం) :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ తో విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు డిమాండ్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు నివాసంలో బుధవారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కుటుంబం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందన్నారు. పూర్తిస్థాయి అవినీతిని వెలికి తీయాలంటే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ లో భాగంగా కాళేశ్వరం డ్రామా నడుస్తుందని, వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణే శరణ్యమన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును కాళేశ్వరంకు తరలించి తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేశారన్నారు. కొత్త డిపిఆర్ తయారు చేయించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తే, కేంద్ర ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ జీవో నెం. 49 విషయంలో కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మొదట ప్రతిపాదనను సిద్ధం చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం .49 ని విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం తాత్కాలిక నిలుపుదల చేశారని, వెంటనే ఈ జీవో ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, వివిధ మండలాల అధ్యక్షులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెన్సీపై డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలి

**కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి**

**జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురాం**




**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు06(నినాదం) :** కరెన్సీపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు.కరెన్సీపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటో ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి (సిఏపిఎస్ఎస్) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ఆయన మాట్లాడారు.1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్,రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పడిరదన్నారు అన్నారు. జాతీయ జెండా రూపాకల్పన కమిటీ ఏర్పడ్డ రోజు జాతీయ జెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లక్ష మందితో పోస్ట్ కార్డ్స్ పంపిసామని,ఈ అంశం పై పార్లమెంట్‌లో ప్రస్థావించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ జాతీయ అధ్యక్షుడు జాన్, ఓబిసి విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు కిరణ్,కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, చంద్రహస్, బి.సంపత్ తదితరులున్నారు.

## మంథని రెనె హాస్పిటల్‌లో
# పీడియాట్రిక్ సేవలు



**మంథని ఆగస్టు 6 (నినాదం) :** మంథని లోని రెనె హాస్పిటల్ లో గురువారం నుండి ప్రముఖ పీడియాట్రిక్ వైద్యులు డా. సత్యంబాబు (సత్యంబాబు హాస్పిటల్, గోదావరిఖని వారిచే) ప్రతి మంగళవారం, గురువారం ఉదయం 9:00 గంటల నుండి 11:30 గంటల వరకు వైద్య సేవలు అందించనున్నట్లు రెనె హాస్పిటల్ చైర్మన్ డా. బంగారి స్వామి తెలిపారు. మంథని చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రెనె హాస్పిటల్‌లో జనరల్ ఫిజిషియన్ ద్వారా 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ప్రతి నెల రెండు సార్లు సేవలు అందించనున్నరాని తెలిపారు. చిన్నపిల్లల వైద్య సేవల కొరకు పీడియాట్రిక్ విభాగాన్ని ప్రారంభించనున్నామని ఆరోగ్యమే మహాభాగ్యం అనే దృష్టితో, మంథని ప్రాంతానికి చెందిన ప్రజలందరికీ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వారు తెలిపారు.

## పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు06(నినాదం) :** పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ధన్యవాదములు తెలిపారు.బుదవారం పట్టణంలోని పెద్ద మజీద్ నుండి అమర్ నగర్ వరకు జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో దాదాపు 33 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించడం జరిగిందని,అలాగే దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం, శంకర్ గంజ్ నుండి జెండా చౌరస్తా వరకు మరియు జెండా చౌరస్తా నుండి శుభాష్ విగ్రహం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ వారికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు బండి అనిల్ కుమార్,వాణి, రాముడు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## అక్రమ ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**ధర్మారం ఆగస్టు 6 (నినాదం) :** మండలం లోని శాయంపేట గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 16 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక ను పక్క సమాచారం మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు స్వాధీనం చేసుకుని, రెవెన్యూ అధికారులకు ఆ ఇసుకను అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపాడు.

## పద్మశాలీలను సన్మానించడం
# గర్వంగా ఉంది

**జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య**



**సుల్తానాబాద్, ఆగస్టు 06(నినాదం):** చేనేత వృత్తిలో రాణిస్తున్న పద్మశాలీలను సన్మా నించడం గర్వకారణమని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీల య్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సుల్తానా బాద్ మండలం కనుకుల,తొగర్రాయి, కనగర్తి గ్రా మలకు చెందిన 70 మంది చేనేత కార్మికులను శ్రీ వెంకటేశ్వర చేనేత పారిశ్రామిక సహకార సంఘం కనుకుల లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జా తీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు గా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప లువురు మాట్లాడుతూ, రెక్కాడితే డొక్కాడే చేనే త కార్మికులు దుర్భర జీవితం గడుపు తు న్నారని ప్రభుత్వం వారిని ఆదుకొని వారి కి అన్ని రకాల అండగా ఉండాలని సబ్సిడీపై యంత్రాల తోపాటు పనిముట్లు అందించాలని అలాగే సైకిలా పై తిరుగుతూ బట్టలు విక్రయిస్తున్న పద్మశాలి కులస్తుల కు సబ్సిడీపై మోపెడ్లు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు బత్తుల రమేష్, జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదా నందం, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ప్రచా ర కార్యదర్శి పేగడ చందు, ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు పర్ష రమేష్, సహకార సంఘం కార్యదర్శి సిరిపురం అంజయ్య, ఆడెపు చంద్రమౌ ళి, దిడ్డి తిరుమల్ దాస్, లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## ప్రజలపై మమకారం..
# ప్రవీణ్ అన్న కిట్లతో సహకారం

**జనరంజక నేతగా ప్రవీణ్‌కు గుర్తింపు**

**అన్ని వర్గాల జనం ఆయనకు బలం**

**లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు సేవలు**





**సుల్తానాబాద్, ఆగస్టు 06(నినాదం):** ప్రజలపై మమకారం.. ప్రవీణ్ అన్న కిట్లతో నలు గురికి సేవ చేయాలనే ఆశయం కోసం పరితపించే నాయకుడు... దానికోసం ఎంత ఖర్చైనా వెనకా డకుండా కష్టపడే ఓర్పు, ఏ పదవి లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న మృదు స్వభావి లయన్స్ క్లబ్ ద్వారా విస్తృతంగా సేవలందిస్తున్న సేవ స్ఫూర్తి ప్రదాత, ఆయనే సుల్తానాబాద్ మం డల కేంద్రానికి చెందిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్. ఆయన బిజెపి లో క్రమశిక్షణగా కలిగిన నాయకు డిగా, సేవ మార్గంలో ముందుకెళ్తూ అందరివాడు మిట్టపల్లి ప్రవీణ్ అని పేరు సంపాదించుకున్నాడు.

**ప్రవీణ్ అన్న కిట్లతో సేవా కార్యక్రమం..**

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లి పా ల వారోత్సవం,గర్భిణీ స్త్రీలకు శ్రీ మంతాలు నిర్వ హించిన మహిళలకు ప్రవీణ్ అన్న కిట్లు మొదట గా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రవీణ్ అన్న కిట్లలో పుట్టిన పిల్లలకు వెచ్చగా ఉండడానికి చిన్న పరుపు,కొట్, దోమ తెర,బేబీ పౌడర్, సోప్, నువ్వు ల నూనె పాటు తల్లి పిల్లల ఆరోగ్యం కోసం ఎనర్జీ పౌడర్ అందజేస్తానని హామీ ఇచ్చారు. దీన్ని మ హిళ లందరూ సద్వినియోగం చేసుకోవాలని అ న్నారు.

**ప్రజలతో మమేకమై ముందుకు సాగుతా..**

సుల్తానాబాద్ పట్టణం, మండలం, పెద్దపల్లి జిల్లా కాకుండా ఉమ్మడి జిల్లా కేంద్రంలో మంచి పలుకు బడి కలిగిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ అనుకూలి స్తే జడ్పిటిసి, మున్సిపల్ లో పోటీ చేస్తానని,తన గెలుపుతధ్యమేనని అంటున్నాడు. అందుకు అ న్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతుగా నిలుస్తారని ధీమాలో ఉన్నాడు. ప్రజల సమస్యల ప రిష్కారానికి ముందు వరుసలో ఉంటానని అం టున్నాడు.



## మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06 (నినాదం) :** మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు మాలి కులస్తులు, పూలే సేవ సమితి సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలి కులస్తులము గత 40 ఏళ్లుగా ఎస్టీ హోదా కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నామన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యా ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాలీలకు ఆంధ్రా, రాయలసీమ ప్రాంతంలో ఉన్నవారికి ఎస్టీ హోదా కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలీలకు బీసీ హోదా ఇవ్వడం వలన చాలా నష్టపోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తామని గత ప్రభుత్వం రెండుసార్లు తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదన లు పంపినట్లు సమాచారం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గత ఎన్నికలలో బిజెపి తరఫున పోటీలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు మాలీలకు ఎస్టీ హోదా కల్పిస్తామని వాగ్ధానాలు చేసి హామీలు ఇచ్చారన్నారు. భాజపా ప్రభుత్వం మాలిలకు ఎస్టీ హోదా కల్పించాలని, వీలైనంత తొందరగా తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు, మాలి కులస్తులు పూలే సేవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

# అనిశాకు చిక్కిన జగిత్యాల డిటివో

## 22 వేల లంచం తీసుకొంటూ పట్టుబడిన డిటివో బధ్రునాయక్ .. 31న ఉద్యోగ విరమణ

**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 6( నినాదం )** జగిత్యాల జిల్లా కేంద్రంలో వరుస ఏసీబీ దాడులలో అవినీతి అధికారులు పట్టు బడుతున్నారు. ఇటీవలే పి.ఆర్ డిపార్ట్మెంట్ ఏ.ఈ అనీల్ కుమార్ ఏసిబి అధికారులకు పట్టుబడిన సంఘటన మరువక ముందే మరో ఏసీబీ దాడి ఘటన జగిత్యాలలో సంచలనం లేపింది.
జగిత్యాల శివా రులో ఉన్న జిల్లారవాణాశాఖ ఆఫీస్‌లో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బధ్రు నాయక్ ఏసీబీకి పట్టు బడ్డారు. తన డ్రైవర్ ద్వారా కోరుట్ల కు చెందిన జేసిబి డ్రైవర్ నుంచి తన డ్రైవర్ ద్వారా 22 వేల లంచం తీసుకొంటూ ఏసీబీ అధికారులకు పట్టు బడ్డారు. అయితే జిల్లా రవాణా శాఖ అధికారి ఈ నెల 31 న పదవి విరమణ చేయనున్నారు.



**విధుల్లో చేరింది మొదలు ఇదే దూకుడు**
జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా బధ్రు నాయక్ విధుల్లో చేరింది మొదలు ఇదే దూకుడు ప్రదర్శించేవారన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి పనిలో మామూళ్ళ బేరమే నిత్యం ఉంటుందన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 31 న రిటైర్మెంట్ కానున్న నేపథ్యంలో వసూళ్ళ పర్వానికి పెద్దగానే తెరలేపినట్లు విని పిస్తోంది. గతంలోనూ ఏసిబికి చిక్కి కొన్నేండ్ల తర్వాత తిరిగి విధుల్లో చేరినట్లు తెలిసింది. పదవి విరమణ చేసే సమయానికిదాదాపుగా2లక్షలవేతనం పొందాల్సిన బధ్రునాయక్ నెలకు80వేలకు పైగా సాలరీ తీసుకొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపుగా 30పైగా వివిధ కేసుల్లో బధ్రునాయక్ చిక్కుకొని ఇంక్రిమెంట్లు నష్టపోయినట్లు అదే శాఖ ఉద్యోగులు అంటున్నారు. ఏది ఏమైనా వరుస ఏసిబీదాడులతో అవినీతి అధికారుల్లో వణుకు మొదలైంది.

# ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ
ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి సేవలు
సమయ పాలన తప్పని సరి
వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు6(నినాదం):** ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతిఒక్కరికి నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు.ప్రతి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు.మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని,నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.
సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని,ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు.జిల్లాలో అధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని,వీటిని తగ్గించేం దుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ. ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన తప్పని సరిగా పాటించాలని, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సజావుగా జరగాలని ఆదేశించారు.జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని, రోగులు, కుటుంబ సభ్యులతో వైద్యులు,సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని,ఇంకా మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ డ్రామాలు

ఓబీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రెస్ కు ఇష్టంలేదు.
అందుకే కాలయాపన.
అసెంబ్లీలో బిల్లు పెడితే మద్దతు ఇస్తాం.
బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు.




**ఆసిఫాబాద్, ఆగస్టు 6 (నినాదం న్యూస్)** బీసీ రిజర్వేషన్ బిల్లు పై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో అప్పుడు ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పుడు బీసీలకు 32 శాతం మిగితా 10శాతం ముస్లింలకు ఇస్తామని ఓబీసీ లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్లో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇస్తామని అప్పుడు కాంగ్రెస్ ఈ మాట చెప్పలేదన్నారు. అసలు కాంగ్రెస్ కు ఓబీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇష్టంలేదని. అందుకే కాలయాపన చేస్తూ రాష్ట్రపతి. ప్రధాన సమయం ఇవ్వడం లేదని చెప్పి.బీజేపీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని.. అసలు వారికి రాహుల్ గాంధీ సమయం ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకారం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పెడితే బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని చెప్పుకొచ్చారు.

# నైపుణ్యం ఉన్న యువతకు ఏటిసి కోర్సులతో ఉపాధి భరోసా..

ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు.
నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ.
టేకులపల్లిలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం,ఆగస్టు 6(నినాదం):** యువతకు ఏ.టి.సి.కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారంతో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇం తకు ముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ధర్నాలో పాటతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఆగస్టు 6(నినాదం):** బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టిన మహాధర్నాలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ తనదైన శైలిలో సందేశాత్మక పాటను పాడి నృత్యం చేస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, ఇకనైనా బీసీలపై కేంద్రం ప్రభుత్వం వివక్షత మానుకొని వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీ హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ సమావేశాల్లో పాఠశాలల అభివృద్ధిపై పాట పాడి అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం విధితమే.

# కరీంనగర్‌లో కార్డన్ సెర్చ్

పలు వాహనాలు స్వాధీనం, జరిమానా
చట్టాలపై అవగాహన కల్పించిన పోలీస్ కమిషనర్

**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 6 (నినాదం):** కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఈరోజు భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ వెంకటరమణ తెలిపారు.ఈ తనిఖీ లల్లో సరైన ధ్రువపత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 బైకులు, ఒక కారు ఉన్నాయి. అలాగే, నంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలలు ఒకే నంబర్ ప్లేట్ ఉన్న 25 వాహనాలకు, ఇతర నిబంధనల ఉల్లంఘనల కారణంగా 27 వాహనాలకు జరిమానా విధించారు.ఈసందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

**సైబర్ నేరాలపై అవగాహన..**
సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930కు కాల్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందవచ్చని పోలీసులు వివరించారు.







**మాదకద్రవ్యాలపై..**
మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం చట్టరీత్యా నేరం అని స్పష్టం చేస్తూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

**షీ టీమ్‌పై అవగాహన..**
షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో జరిగే వేధింపులపై అమ్మాయిలను హెచ్చరించారు. అపరిచితులకు ఫోటోలు పంపవద్దని, వేధింపులకు గురైతే భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌ను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సజన్‌రెడ్డి, సదన్ కుమార్, పుల్లయ్యతోపాటు దాదాపు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 300 మంది స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం క షి చేస్తామని అందరు ప్రతిజ్ఞ చేశారు.

NINADAM CINEMA



# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండాపోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్దార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.

## పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

## చిరంజీవి బర్త్‌డేకు 157 సినిమా ఫస్ట్ లుక్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి తాజా అప్‌డేట్ ఒకటి బయటకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌తో ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి



ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది.

## పెద్ద స్టార్లతో నటిస్తే చాలా ఇబ్బందులు : రాజ్‌బీశెట్టి



యాక్టర్‌గా, దర్శకుడిగా, రైటర్‌గా, నిర్మాతగా కన్నడ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుల్లో టాప్‌లో ఉంటాడు రాజ్ బీ శెట్టి. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నిర్మించిన సు ఫ్రమ్ సో ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆగస్టు 8న తెలుగులో విడుదల కానుంది. కాగా రాజ్ బీ శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన జర్నీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌ను డైరెక్ట్ చేస్తున్నాడన్న పుకార్లను కొట్టిపారేశాడు రాజ్ బీ శెట్టి. అలాంటి కాంబినేషన్ ఏం లేదని చెప్తూనే తాను ప్రస్తుతం ఓ థ్రిల్లర్ ప్రాజెక్టుపై బిజీగా ఉన్నానని చెప్పాడు. అయితే ఆ ప్రాజెక్ట్ ఏంటనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇక స్టార్ యాక్టర్లతో (పెద్ద స్టార్లతో) నటించేందుకు ఆసక్తి చూపించకపోవడంపై ప్రశ్నించగా.. అలాంటి స్టార్లతో నటించేటప్పుడు తరచూ షెడ్యూల్స్‌లో విభేదాలు తలెత్తి కష్టాలు పడాల్సి వస్తుందంటూ చెప్పుకొచ్చాడు. ఒకవేళ పెద్ద స్టార్లతో చేయాల్సి వస్తే తాను ఎంతగానో అభిమానించే శివరాజ్‌కుమార్‌తో నటించేందుకు రెడీ అన్నాడు. రాజ్ బీ శెట్టి ప్రస్తుతం 45 సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది.

## జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు



పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుం దని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.

## చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ



కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. . ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787